Place your advertisements on website

https://rajadhanivartalu.com
call us at whatsapp

94406 62699

# రాజధాని వార్తలు

# RAJADHANI VARTALU

ఏపి రాజధాని అమరావతి రైతులు ఇప్పటికీ ప్రభుత్వం నుండి తమ వార్షిక కౌలు చెల్లింపుల కోసం ఎదురు చూస్తున్నారు. ప్రభుత్వం వారి వార్షిక కౌలు వీలైనంత త్వరగా చెల్లిస్తుందని ఆశిస్తున్నాను. ప్రభుత్వం మరింత ఆలస్యం చేస్తే అవి సరైన పద్ధతి కానే కాదు- పి.హుస్సేన్ ఖాన్, ఎం.ఎస్.సి. ఎడిటర్, రాజధాని వార్తలు
rajadhanivartalu@gmail.com
94406 62699

అమరావతి సంపుటి (Vol) : 7 సంచిక (Issue): 176 పేజీలు (Pages): 8 వెల: రూ. 2.00 ఆంధ్రప్రదేశ్ 'రాజధాని' తొలి తెలుగు దినపత్రిక (Andhra Pradesh Capital's First Telugu Daily)
బుధవారం, 18 - 2 - 2026
94406 62699 rajadhanivartalu rajadhaniv www.rajadhanivartalu.com NI No.: APTEL/2019/77985 Postal regd: GTR/114/2025-27 స్థాపితం : 2015

## ఏప్రిల్ మొదటి వారంలో అస్సాం అసెంబ్లీ ఎన్నికలు



**గువాహటి:** అస్సాం అసెంబ్లీ ఎన్నికలు ఏప్రిల్ మొదటి వారంలో జరిగే అవకాశం ఉందని విశ్వసనీయ వర్గాల సమాచారం. ఒకే విడతలో పోలింగ్ జరుగనున్నట్టు చెబుతున్నారు. ఎన్నికల కమిషన్ ఇంకా తేదీలను ప్రకటించనప్పటికీ మార్చి రెండో వారంలో ఎన్నికల షెడ్యూల్‌ను ప్రకటించే అవకాశాలున్నాయి. 126 మంది సభ్యుల అస్సాం అసెంబ్లీ గడువు 2026 మే 20వ తేదీతో ముగియనుంది. ఆ తేదీకి ముందే తాజా ఎన్నికలు పూర్తి కావాల్సి ఉంటుంది. అస్సాం ఎన్నికల్లో పోటీ ప్రధానంగా అధికార బీజేపీ, కాంగ్రెస్ మధ్యనే ఉంటుందని అంచనా వేస్తున్నారు. అస్సాంలో వరుసగా మూడోసారి అధికార పగ్గాలు చేపట్టి హ్యాట్రిక్ సాధించాలనే పట్టుదలతో బీజేపీ ఉంది. అయితే ఒకప్పుడు తమకు కంచుకోటగా ఉన్న రాష్ట్రంలో తిరిగి అధికారంలోకి రావాలని కాంగ్రెస్ పావులు కదుపుతోంది. పార్టీ అగ్రనేతల పర్యటనలను ఖరారు చేస్తూ ముందస్తు ప్రచారాన్ని కూడా మొదలుపెట్టింది.

**బీజేపీ సీఎం అభ్యర్థిగా హిమంత**

పార్టీ నుంచి రెండుసార్లు ముఖ్యమంత్రిగా ఉన్న హిమంత బిశ్వా శర్మను మరోసారి ముఖ్యమంత్రి అభ్యర్థిగా బీజేపీ ప్రకటించే అవకాశాలు బలంగా ఉన్నాయి. రాష్ట్రంలో హిమంత బిశ్వా శర్మకు ఉన్న పాపులారిటీ, అట్టడుగు స్థాయి వర్గాల్లో ఆయనకు గట్టిపట్టు ఉండటం పార్టీ విజయావకాశాలను మెరుగుపరుస్తుందని అధిష్టానం భావిస్తున్నట్టు తెలుస్తోంది. అస్సాంలో ఎన్నికల ప్రచార ప్లాన్‌ను కూడా బీజేపీ ఖరారు చేసినట్టు చెబుతున్నారు. ఇందులో భాగంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్‌షా తదితర ప్రముఖులు రాష్ట్రవ్యాప్తంగా పలు ర్యాలీల్లో పాల్గొననున్నారు.

## త్వరలో విజయవాడ రైల్వేస్టేషన్ మోడ్రనైజేషన్ పూర్తి : ఎంపీ కేశినేని శివనాథ్



**విజయవాడ, (రాజధాని వార్తలు):** విజయవాడ రైల్వే ప్రాజెక్టుల నిర్మాణం, పురోగతి అంశాలపై రైల్వే డీఆర్ఎంతో విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ మంగళవారం భేటీ అయ్యారు. ఈ సమావేశంలో వివిధ రైల్వే ప్రాజెక్టుల పనితీరు, కేంద్రం – రాష్ట్ర ప్రభుత్వాల సహకారం వంటి అనేక అంశాలను ఎంపీకి డీఆర్ఎం వివరించారు. ఈ సందర్భంగా ఎంపీ కేశినేని శివనాథ్ మాట్లాడుతూ.. రైల్వే ప్రాజెక్టులు ఆంధ్రప్రదేశ్‌కు వచ్చేలా కృషి చేసిన రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్, ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ధన్యవాదాలు తెలిపారు. సీఎం చంద్రబాబు నాయుడు ఢిల్లీ వెళ్లినప్పుడల్లా ఏపీకి రైల్వేలు, అమరావతి రైల్వే స్టేషన్, కొత్త రైల్వే లైన్లు ఈ బడ్జెట్‌లో ఉండేలా కృషి చేశారని తెలిపారు. విజయవాడ నగరంలోని పలు సమస్యలపై డీఆర్ఎంతో సుదీర్ఘంగా చర్చించినట్లు ఎంపీ తెలిపారు. విజయవాడ రైల్వే స్టేషన్ ఆధునికీకరణకు సంబంధించి పార్లమెంట్‌లో తాము ప్రస్తావించగానే రైల్వే మంత్రి వెంటనే ప్రక్రియ ప్రారంభించారని తెలిపారు. నీతి ఆయోగ్ నుంచి అనుమతి వచ్చిందని, ప్రీ–బిడ్ మీటింగ్‌లు కూడా జరిగాయని ఎంపీ వెల్లడించారు. భారతదేశం లోనే అత్యంత రద్దీగా, అతిపెద్ద రైల్వే స్టేషన్లలో ఒకటైన విజయవాడ స్టేషన్ మోడ్రనైజేషన్ పూర్తి అయితే.. అమృత్ భారత్ రైల్వే స్టేషన్లను మించి ఆధునిక రూపం సంతరించుకుంటుందని ఎంపీ ఆశాభావం వ్యక్తం చేశారు. పీపీపీ మోడల్‌లో విజయవాడ రైల్వే స్టేషన్ అభివృద్ధి చేయబోతున్నారని తెలిపారు. అతి త్వరలోనే రాయనపాడు రైల్వే స్టేషన్.. అమృత్ భారత్ స్టేషన్‌గా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చేతుల మీదుగా ప్రారంభం కాబోతోందని వెల్లడించారు. గుణదల రైల్వే స్టేషన్ కూడా అమృత్ భారత్ స్టేషన్ కింద ప్రారంభం అవుతుందని ఎంపీ ప్రకటించారు. ఎన్టీఆర్ జిల్లాలో మిగిలిన ఏకైక స్టేషన్ కొండపల్లి అని.. దీనికి కూడా అమృత్ భారత్ కింద అప్లై చేసి, అమృత్ భారత్ 2.0 సెకండ్ ఫేజ్ కింద తీసుకు రాబోతున్నామని చెప్పారు. కొండపల్లి రైల్వే స్టేషన్‌లో రెండు ప్లాట్‌ఫామ్‌ల అభివృద్ధికి సుమారు రూ.10 కోట్లు మంజూరు చేసినట్లు ఎంపీ కేశినేని శివనాథ్ వెల్లడించారు.

## మార్చి 16 నుంచి పట్టాలెక్కనున్న తిరుపతి - పూరి సరికొత్త ఎక్స్‌ప్రెస్ రైళ్లు




**తిరుపతి, (రాజధాని వార్తలు):** వచ్చేనెల 16 నుంచి తిరుపతి–పూరి ఎక్స్‌ప్రెస్ రైళ్లు సరికొత్తగా (ఎరుపురంగు) పట్టాలెక్కనున్నాయి. తమిళనాడు పెరంబదూర్‌లో తయారైన ఓ రైలు సోమవారం సాయంత్రం తిరుపతి నుంచి రేణిగుంట మీదుగా నూతన కాంతులతో కళకళలాడుతున్న గ్రీన్ ఇంజన్, ఎరుపు రంగులో ఉన్న 20 బోగీలతో దూసుకెళ్లింది. అందులో పైలట్లు, వెనుక సిగ్నల్ మెన్ తప్ప ప్రయాణికులెవ్వరులేరు. ఖాళీగా దూసుకెళుతుండడం చూపురులను ఆకట్టుకుంది. ప్రయోగాత్మకంగా కొన్ని కిలోమీటర్లు నడపడంతో పాటు ఎక్కడి నుంచి ప్రవేశపెట్టాలో ఆ ప్రాంతానికి ముందుగానే చేర్చే క్రమంలో ఆ రైలు పరుగులు పెట్టిందని అధికారులు తెలిపారు. 17480 నెంబర్‌తో ప్రతి నిత్యం ఉదయం 11.05 గంటలకు తిరుపతి నుంచి పూరికి బయల్దేరుతుంది. అలాగే రాత్రి 17479 నెంబర్‌తో రాత్రి 8.05 గంటలకు తిరుపతికి చేరుకొని ఆగుతుంది. ఇలా మొత్తం నాలుగు రైళ్లు నడుస్తూ ప్రతిరోజు నిర్దేశిత సమయానికి రాకపోకలు సాగిస్తాయి.

## విజన్ 2047 లక్ష్యాలకు అనుగుణంగా బడ్జెట్ : ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు



**అమరావతి, (రాజధాని వార్తలు):** ఏపీ శాసనసభలో బడ్జెట్‌పై చిలకలూరిపేట ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు మాట్లాడారు. ఈ బడ్జెట్ రాష్ట్ర ముఖచిత్రాన్ని మార్చేదిగా ఉందని పేర్కొన్నారు. రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేని విధంగా భారీ బడ్జెట్ ప్రవేశపెట్టారని తెలిపారు. మూలధన వ్యయాన్ని భారీగా పెంచడం ద్వారా ఆస్తులు సమకూరుతాయన్నారు. రెవెన్యూ లోటును తగ్గించడం ద్వారా రాష్ట్ర భవిష్యత్తుపై నమ్మకం పెరిగిందని ఆయన అభిప్రాయపడ్డారు. వ్యవసాయ రంగంలో సాంకేతికత వినియోగాన్ని పెంచారని ఎమ్మెల్యే తెలిపారు. వ్యవసాయ అనుబంధ రంగాలకు 50 వేల కోట్లకు పైగా కేటాయించడం ద్వారా ఇది నిజమైన రైతు ప్రభుత్వమని నిరూపించారని పుల్లారావు పేర్కొన్నారు. పోలవరం ప్రాజెక్టుకు 6 వేల కోట్లకు పైగా నిధులు కేటాయించారని తెలిపారు. ధరల స్థిరీకరణ నిధి ద్వారా రైతులకు గిట్టుబాటు ధర కల్పించే చర్యలు తీసుకున్నారని, రైతు నష్టపోతే రాష్ట్రం నష్టపోతుందని ఆయన అన్నారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీల సంక్షేమానికి రూ.91 వేల కోట్లు కేటాయించారన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలోనూ లేని విధంగా 'తల్లికి వందనం' పథకం ద్వారా విద్యార్థికి రూ.15 వేలు అందిస్తున్నామని చెప్పారు. అత్యధిక సామాజిక భద్రత పెన్షన్లు ఇస్తున్న రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ నిలిచిందని అన్నారు. పరిశ్రమలు, ఐటీ కంపెనీలకు ప్రోత్సాహకాలు ఇస్తున్నారని తెలిపారు. దేశంలో అత్యధిక పెట్టుబడులు సాధించిన రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అని చెప్పారు. విజన్ 2047 లక్ష్యాలకు అనుగుణంగా బడ్జెట్ రూపొందించారన్నారు. అప్పుల చీకట్లో ఆశాదీపంగా వెలిగిన బడ్జెట్ ఇదని ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు పేర్కొన్నారు.



**భారత రాష్ట్రపతి శ్రీమతి ద్రౌపదీ ముర్ము ఇంటర్నేషనల్ ఫ్లీట్ రివ్యూ కోసం విశాఖపట్నం చేరుకున్నారు. శ్రీమతి ద్రౌపది ముర్ముకి రాష్ట్ర గవర్నర్ జస్టిస్ ఎస్ అబ్దుల్ నజీర్, ఉప ముఖ్యమంత్రివర్యులు పవన్ కళ్యాణ్ స్వాగతం పలికారు.**

## రూ. 194 కోట్లతో 100 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల భవనాల నిర్మాణం

### - 976 పీహెచ్సీ భవనాలకు రిపేర్లు చేపట్టాం - వైద్యసేవల బలోపేతానికి 2500 డాక్టర్లు, పారా మెడికల్ సిబ్బంది నియామకం - వ్యక్తి ఆధారిత సేవలకోసం 'సంజీవని' ని సీఎం తీసుకొచ్చారు : శాసన మండలిలో మంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడి



**అమరావతి, (రాజధాని వార్తలు):** రాష్ట్రంలో రూ. 194 కోట్ల వ్యయంతో 100 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల (పిహెచ్‌సిలు) నిర్మాణం జరుగుతోందని వైద్యారోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు. రాష్ట్రంలో ఇప్పటికే 1144 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు (పిహెచ్‌సిలు) పనిచేస్తున్నాయని, వాటికి సొంత భవనాలున్నాయని మంత్రి తెలిపారు. మరో 88 పీహెచ్సీలను మంజూరు చేశామని, వాటి నిర్మాణాలు వివిధ దశల్లో ఉన్నాయని చెప్పారు. శాసన మండలిలో మంగళవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల భవనాలకు సంబంధించి పలువురు సభ్యులడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానం చెప్పారు. 12 పీహెచ్సీలకు కొత్త భవనాలు అవసరమని గుర్తించామని, ఆ దిశగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. గ్రామీణ పేదలకు విస్తృతమైన వైద్య సేవల్ని అందించేందుకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్ని మరింత పటిష్టం చేశామన్నారు. 976 పిహెచ్సీ భవనాలకు పూర్తి స్థాయిలో రిపేర్లు చేపట్టామని, అలాగే 152 కొత్త పిహెచ్సీల్లో మౌలిక సదుపాయాల కల్పనకు చర్యలు తీసుకున్నామని మంత్రి వివరించారు.

**త్వరలో 110 మంది డాక్టర్ల నియామకం**

గ్రామీణ ప్రాంతాల్లో 1144 పీహెచ్‌సిలు, పట్టణ ప్రాంతాల్లో 560 యుపిహెచ్‌సీలు ఉన్నాయని మంత్రి తెలిపారు. గ్రామీణ, పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో సేవల్ని మరింత చేరువ చేసేందుకు ఇటీవల 2500 మంది డాక్టర్లు, పారా మెడికల్ సిబ్బందిని నియమించామని, మరో 110 మంది డాక్టర్లను త్వరలో నియమించేందుకు చర్యలు తీసుకున్నామని మంత్రి సభకు తెలిపారు. వ్యక్తి ఆధారంగా (ఎలక్ట్రానిక్ హెల్త్ రికార్డు) ముందస్తు ఆరోగ్య సంరక్షణా చర్యల్ని(ప్రివెంటివ్ హెల్త్ కేర్) చేపట్టాలన్న ఉద్దేశంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 'సంజీవని' కార్యక్రమాన్ని తీసుకొచ్చారని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమాన్ని పటిష్టంగా అమలు చేసేందుకు కావాల్సిన సిబ్బంది నియామకానికి టాటా ఎండితోనూ, అదేవిధంగా టెక్నాలజీ ట్రాన్స్‌ఫర్మేషన్ కోసం గేట్స్ ఫౌండేషన్‌తోనూ ప్రభుత్వం ఒప్పందాన్ని కుదుర్చుకుందన్నారు. సంజీవని కార్యక్రమం అమలులో భాగంగా సిబ్బంది అందరికీ శిక్షణ కూడా ఇచ్చామన్నారు.

**కొత్తగా 19 డయాలసిస్ సెంటర్లు మంజూరు చేశాం**

పీహెచ్సీల్లో అవకాశం ఉన్నచోట శిక్షణ పొందిన డాక్టర్లు, నర్సింగ్ స్టాఫ్ ప్రసవాల్ని నిర్వహిస్తున్నారని మంత్రి తెలిపారు. ప్రసవాలు చేసేందుకు అల్ట్రా స్కాన్లు, టిఫా స్కాన్ల అవసరముంటుందని, 30 పడకల సామాజిక ఆరోగ్య కేంద్రాల్లో (సిహెచ్‌సిల్లో) ఇవి జరుగుతున్నాయన్నారు. ప్రతి ఒక్కరి హెల్త్ రికార్డును డిజిటలైజ్ చేయాలనే ఉద్దేశంతో ఆయుష్మాన్ భారత్ డిజిటల్ మిషన్ (ఏబిడిఎం) యూనిక్ ఐడీని కూడా క్రియేట్ చేస్తున్నామన్నారు. 25 నెలల్లో 19 డయాలసిస్ సెంటర్లను మంజూరు చేశామని మరో ప్రశ్నకు సమాధానంగా మంత్రి చెప్పారు. పిహెచ్సీల్లో డయాలసిస్ సెంటర్లు లేవని, సిహెచ్సీల్లోనే ఉన్నాయని మంత్రి సభకు వివరించారు.

## అమరావతి - అసెంబ్లీ ప్రశ్నోత్తరాల సమయం




**అమరావతి, (రాజధాని వార్తలు):**
మంత్రి నిమ్మల రామానాయుడు పాయింట్స్.
ధవళేశ్వరం బ్యారేజ్ గేట్ల పునర్నిర్మాణంపై అసెంబ్లీలో సమాధానం చెప్పిన మంత్రి నిమ్మల రామానాయుడు. ఉమ్మడి తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల్లో 10.13 లక్షల ఎకరాలకు సాగు, లక్షలాది మంది ప్రజలకు తాగునీరు, పారిశ్రామిక అవసరాలు తీర్చుతోంది ధవళేశ్వరం బ్యారేజ్. గోదావరి డెల్టా వ్యవస్థకు గుండె వంటిది ధవళేశ్వరం బ్యారేజ్. 2014 లో నాడు టిడిపి ప్రభుత్వం గోదావరి డెల్టా ఆధునీకరణ కింద 31.77 కోట్లతో 175 గేట్లలో 58 కొత్త గేట్లు ఏర్పాటు చేసాం. 2024లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మిగిలిన 117 గేట్లు మార్చడానికి 150.09 కోట్ల నిధులు మంజూరు చేసాం. బ్యారేజ్ ప్రమాదంలో ఉందని జజౌజ హెచ్చరించినా కూడా వైసీపీ ప్రభుత్వం బ్యారేజ్ వైపు కన్నెత్తి చూడలేదు. నాడు బ్యారేజ్‌కి నిధులిచ్చిన చంద్రబాబే, మరలా నేడు ధవళేశ్వరం బ్యారేజ్‌కి కొత్త గేట్ల ఏర్పాటుకు 150 కోట్లు నిధులిచ్చారు. గోదావరి డెల్టా కాలువల్లో నీటి సరఫరాకు అంతరాయం లేకుండా సాగు అవసరాలను దృష్టిలో ఉంచుకుని స్టాప్ లాగ్ గేట్లను వినియోగిస్తూ, దశలవారీగా పనులు చేస్తాం. గోదావరి డెల్టాలో ముంపు సమస్య, లాకులు, గేట్ల మరమ్మత్తులకు సమగ్ర డిపిఆర్ తయారు చేయడానికి, లైడార్ సర్వే కోసం 13.4 కోట్లు కేటాయించాం. ఉమ్మడి గోదావరి జిల్లాల్లో ఏరియల్ లైడార్ సర్వే జరుగుతోంది.

# 20న సాంస్కృతిక వైభవం



**విజయనగరం, (రాజధాని వార్తలు):** ఈనెల 20వ తేదీన మధ్యాహ్నం రెండు గంటలకు ఘంటసాల సంగీత సాంస్కృతిక సమాఖ్య, తెలుగు భాషా పరిరక్షణ సమితి సంయుక్తంగా సీతం కళాశాలలో సాంస్కృతిక వైభవం అనే పేరుతో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని సమాఖ్య వ్యవస్థాపకులు సముద్రాల గురు ప్రసాద్ పేర్కొన్నారు. తోటపాలెం సత్య కళాశాలలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం పురస్కరించుకొని నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో ప్రముఖ నృత్య కళాకారిణి, వివిధ దేశాలలో నృత్య ప్రదర్శనలు ఇచ్చిన అన్నా నేహా థామస్‌కు నటరాజ పురస్కారం ప్రదానం చేయనున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో వరలక్ష్మీ త్యాగరాజు సంగీత కళాశాల విద్యార్థులు,గీతాంజలి విద్యాసంస్థల విద్యార్థులు నాట్యం చేస్తారని, సంగీత ఉపాధ్యాయిని శైలజ నేతృత్వంలో మహాత్మ జ్యోతిబాపూలే ఆంధ్రప్రదేశ్ బ్యాక్వర్డ్ క్యాస్ట్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్‌కు చెందిన విద్యార్థినిలు దేశభక్తి గీతాలు, మాతృభాష గొప్పతనంపై ప్రత్యేక గీతాలు ఆలపిస్తారని అన్నారు. లిమ్కా బుక్ ఆఫ్ రికార్డ్స్ విజేత ప్రముఖ చిత్రకారుడు పి రాజేశ్వరరావుచే చిత్ర కళా ప్రదర్శన ఏర్పాటు చేశామని, నంది అవార్డు పురస్కార గ్రహీత తిరుపతి నాయుడు, ప్రముఖ కవి, రచయిత కాగుపాటి నారాయణమూర్తి, ఎం వి ఎస్ సుధాకర్ పట్నాయక్ లచే పద్య పారిజాతం అనే ప్రత్యేక కార్యక్రమం ఉంటుందని అన్నారు. మీడియా సమావేశంలో ముందుగా సత్య విద్యా సంస్థల సంచాలకులు డాక్టర్ మజ్జి శశిభూషణ్ రావుతో కలసి గురు ప్రసాద్ ఉత్సవ ఆహ్వాన ప్రతులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్ శశిభూషణ్ రావు మాట్లాడుతూ తెలుగు భాష పరిరక్షణ అందరి బాధ్యత అని, ఇటువంటి కార్యక్రమాలు ఘంటసాల సంగీత సాంస్కృతిక సమాఖ్య ఆధ్వర్యంలో సీతం కళాశాలలో నిర్వహించడం ముదావమని పేర్కొన్నారు. ఈ సమావేశంలో సత్య డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపాల్ డాక్టర్ సాయి దేవమణి, వైస్ ప్రిన్సిపాల్ కెప్టెన్ సత్యవేణి, డిమ్స్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# రైల్వే ఉద్యోగి "అప్పలనాయుడు"కు ఉత్తమ ఉద్యోగి అవార్డు




**నెల్లిమర్ల/గజపతినగరం, (రాజధాని వార్తలు):** నగర పంచాయతీ పరిధిలోని జరజాపుపేట గ్రామానికి చెందిన రైల్వే ఉద్యోగి మహంతి అప్పలనాయుడుకు అరుదైన గుర్తింపు లభించింది. ఈస్ట్ కోస్ట్ రైల్వే వాల్తేరు డివిజన్లో ఇంజనీరింగ్ విభాగంలో సుమారు 20 వేల మంది ఉద్యోగులు పనిచేస్తుండగా ఈ ఏడాదికి అప్పలనాయుడుకు సేఫ్టీ విభాగం నుంచి ఉత్తమ ఉద్యోగి అవార్డు వరించింది. అప్పలనాయుడు ప్రస్తుతం జిల్లాలోని గజపతినగరం ఇంజనీరింగ్ సెక్షన్ పరిధిలో బొండపల్లి గేట్ మెన్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. విశాఖపట్నం డివిజనల్ రైల్వే మేనేజర్ కార్యాలయంలో సోమవారం జరిగిన కార్యక్రమంలో అప్పలనాయుడును డివిజనల్ రైల్వే మేనేజర్ లలిత్ బొహ్రా, జనరల్ మేనేజర్ పరమేశ్వర్ పంక్వాల్ చేతుల మీదుగా ఘనంగా సత్కరించి అవార్డును ప్రశంస పత్రాన్ని అందజేశారు. 2013లో రైల్వేలో ఉద్యోగ ప్రస్థానం ప్రారంభించిన అప్పలనాయుడు గత 13 ఏళ్లుగా విధుల్లో అంకితభావం ప్రదర్శించి అప్పలనాయుడు ఎన్నో సార్లు అధికారుల నుంచి ప్రశంసలు పొందారు. అప్పలనాయుడుకు ఉత్తమ ఉద్యోగి అవార్డు లభించడం పట్ల ఉన్నతాధికారులతోపాటు, గజపతినగరం ఇంజనీరింగ్ సెక్షన్ ఇంచార్జ్ సుశీల్ కుమార్, తల్లి శంకరమ్మ, గ్రామ పెద్దలు అభినందించారు.

# ఆటో డ్రైవర్లకు పలు అంశాలపై అవగాహన

**- సీ.ఐ జి.ఏ.వి.రమణ, ఎస్సై కే.కిరణ్ కుమార్ నాయుడు**






**గజపతినగరం, (రాజధాని వార్తలు):** నియోజకవర్గం కేంద్రమైన గజపతినగరం ఆర్టీసీ కాంప్లెక్స్ ఆవరణలో సోమవారం నాడు గజపతినగరం సర్కిల్ ఇన్స్పెక్టర్ జి.ఏ.వి రమణ ఆధ్వర్యంలో ఆటో డ్రైవర్లకు పలు అంశాలపై అవగాహన కల్పించడం జరిగిందని గజపతినగరం ఎస్సై కే.కిరణ్ కుమార్ నాయుడు విలేకరులకు తెలియజేశారు. ఈ సందర్భంగా సి.ఐ జి.ఏ.వి రమణ మాట్లాడుతూ గంజాయి, మత్తు పదార్థాలు వాడకం వలన ఆటో డ్రైవర్లు, యువత నిర్వీర్యం అవుతుందని అన్నారు. అదేవిధంగా మానసిక, శారీరక అనారోగ్యాలకు డ్రగ్స్ కారణభూతమవుతుందని సి.ఐ జి.ఏ.వి రమణ అన్నారు. వాహనదారులు రోడ్డు ప్రమాదాలు జరగకుండా, వాహనాలను రహదారి నిబంధనలకు అనుగుణంగా నడపాలని, ద్విచక్ర వాహనాలను నడిపేటప్పుడు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని ఆయన కోరారు. డ్రగ్స్ మత్తు పదార్థాల నియంత్రణకు, రోడ్డు ప్రమాదాల నివారణపై అందరికీ అవగాహన కలిగించుట కోసం ఆటో యూనియన్‌లో ఉన్న అన్ని ఆటోలకు డ్రగ్స్ వద్దు బ్రో.., హెల్మెట్ ధరించండి – ప్రాణాలను కాపాడుకోండి అనే నినాదాలు గల స్టిక్కర్లను అంటించడం జరిగిందని ఎస్.ఐ కే.కిరణ్ కుమార్ నాయుడు చెప్పారు. ఈ కార్యక్రమంలో గజపతినగరం పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# జాతీయ లోక్ అదాలత్‌ను విజయవంతం చేయండి : మెజిస్ట్రేట్ ఏ.విజయ రాజ్ కుమార్







**గజపతినగరం, (రాజధాని వార్తలు):** వచ్చే నెల 14వ తేదీన జరగనున్న జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని స్థానిక ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ ఏ.విజయ్ రాజ్ కుమార్ కోరారు. సోమవారం ఆయన తన చాంబర్లో న్యాయవాదులు, సర్కిల్ పరిధిలోని సబ్ ఇన్స్పెక్టర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ అదాలత్‌లో ఎక్కువ కేసులు రాజీ అయ్యేలా చూడాలని అన్నారు. రాజీయే రాజమార్గం అన్నారు.

ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ న్యాయవాదులు ఉప్పలపాటి రమేష్ రాజు, దేవుడు, ఎల్.రాంబాబు, జెర్రీపోతుల జగదీష్, సబ్ ఇన్స్పెక్టర్లు కే.కిరణ్ కుమార్ నాయుడు, యు. మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# బిల్ గేట్స్‌తో ముఖ్యమంత్రి భేటీ

**- విసిలో పాల్గొన్న జాయింట్ కలెక్టర్ ఎస్.సేధు మాధవన్**




**విజయనగరం, (రాజధాని వార్తలు):** అమరావతి పర్యటనలో భాగంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సచివాలయంలో సోమవారం రాష్ట్ర మంత్రులు, కార్యదర్శులు మరియు గేట్స్ ఫౌండేషన్ చైర్మన్ బిల్ గేట్స్, అతని బృందంతో గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు కీలక సమావేశం నిర్వహించారు. రాష్ట్రంలో సాంకేతికత, ఆరోగ్యం మరియు వ్యవసాయ రంగాల్లో గేట్స్ ఫౌండేషన్ సహకారంతో చేపట్టబోయే అభివృద్ధి కార్యక్రమాలపై ఈ చర్చ సాగింది. ఈ సమావేశాన్ని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా నుంచి జాయింట్ కలెక్టర్ ఎస్ సేధు మాధవన్, జిల్లా అధికారులు తిలకించారు.


# పాచిపెంట వ్యవసాయ అధికారి కె.తిరుపతిరావు మృతి



**పాచిపెంట, (రాజధాని వార్తలు):** పాచిపెంట వ్యవసాయ అధికారి కె.తిరుపతిరావు గుండెపోటుతో సోమవారం మరణించారు. ప్రకృతి సేద్యాన్ని రైతులు అందించడంలో ఆయన సేవలు మరువలేనివి. ప్రతి రైతు చేదోడు, వాదోడుగా ఉంటూ ఆయన చేసే సేవలు వెలకట్టలేనిది అని రైతులు ఆయనను కొనియాడారు. పలువురు నాయకులు మాట్లాడుతూ ఆయన పాచిపెంటలో చేసే సేవలను మరువలేనని ఇటువంటి నిస్వార్థ సేవలు అందించే అధికారిని చూడలేదని పలువురు కొనియాడారు. ఏ రోజు కూడా తన గురించి కన్నా రైతు బాగుంటే దేశం బాగుంటుందనే ఆలోచనతో ఎనలేని సేవలు అందించిన ఆయనను భగవంతుడు ఈ విధంగా తనలో ఐక్యం చేసుకుంటాడని అనుకోలేదని పలువురు నాయకులు సంతాపాన్ని వ్యక్తం చేశారు. ఇంతమంది అభిమానాన్ని పొందిన ఆయన ఆత్మకు శాంతి కలగాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నాము.

# సీతంలో "ఎలక్ట్రానిక్స్‌లో కృత్రిమ మేధస్సు పాత్ర" పై ఎ.పి.ఎస్.ఎస్.డి.సి హెచ్‌బి ఆధ్వర్యంలో వారం రోజుల నైపుణ్యాభివృద్ధి శిక్షణా కార్యక్రమం



**విజయనగరం, (రాజధాని వార్తలు):** స్థానిక గాజులరేగ పరిధిలో గల సీతం కళాశాలలో "ఎలక్ట్రానిక్స్‌లో కృత్రిమ మేధస్సు పాత్ర"పై ఎ.పి.ఎస్.ఎస్.డి.సి వారిచే వారం రోజుల నైపుణ్యాభివృద్ధి శిక్షణా కార్యక్రమం యొక్క మొదటి రోజు ఫిబ్రవరి 16, 2026న విజయవంతంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎం.శివ నాగరాజు, వి.ఎల్.స్.ఐ ప్రాథమిక అంశాలు ప్రాముఖ్యత, క్రమబద్ధమైన విషయాభివృద్ధి మొదలగు అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. అలాగే ఎ.జయగోపినాథ్, ఎస్.ప్రవీణ్ ఎలక్ట్రానిక్స్‌లో ఆర్టిఫిసియల్ ఇంటలిజెన్స్ పాత్ర మరియు దాని ప్రాముఖ్యత గురించి వివరంగా వివరించారు. కళాశాల డైరెక్టర్ డాక్టర్ మజ్జి శశిభూషణరావు ఢిల్లీ ఆర్టిఫిసియల్ ఇంటలిజెన్స్ శిఖరాగ్ర సమావేశం ప్రాముఖ్యత గురించి వివరించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి.వి రామమూర్తి చిప్ డిజైన్ ప్రాముఖ్యత గురించి విద్యార్థులకు తెలియచేశారు. ఈ.సి.ఈ విభాగాధిపతి డాక్టర్ టి.డి.వి.ఎ.నాయుడు వి.ఎల్.స్.ఐ ఉపకరణాలు, ధాతువు, సారాంశం మరియు మెంటర్ గ్రాఫిక్స్ గురించి విద్యార్థులకు తెలియచేసారు. ఈ కార్యక్రమంలో ఇతర అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు. ఈ శిక్షణ విద్యార్థులలో వ్యవస్థాపక దృక్పథాన్ని పెంపొందించింది మరియు వారిని ప్రేరేపించింది.

# శివనామస్మరణతో మార్మోగిన శైవ క్షేత్రాలు

**- గజపతినగరం ఉమా రామలింగేశ్వర దైవ క్షేత్రంలో భక్తులకు శైవ దర్శనంలో ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేసిన ఎస్.ఐ కె.కిరణ్ కుమార్ నాయుడు**





**గజపతినగరం, (రాజధాని వార్తలు):** మండలంలోని వివిధ గ్రామాల్లో గల శైవ క్షేత్రాలలో ఆదివారం తెల్లవారుజాము నుంచే పరమ శివుడు దర్శనం కోసం భక్తులు బారులు తీశారు. ముఖ్యంగా మండలంలోని గజపతినగరం, మరుపల్లి శివాలయాలలో పరమ శివుడి దర్శనం కోసం భక్తులు బారులు పోటెత్తారు. శంభో శంకర, ఓం నమః శివాయ స్మరణలతో శైవ క్షేత్రాలు మార్మోగాయి. మండలంలోని గజపతినగరం గ్రూపు దేవాలయాలలో గల ఉమా రామలింగేశ్వర శైవ క్షేత్రం, మరుపల్లి గ్రామంలో గల ఉమా రామలింగేశ్వర సంచాయతన సహిత ద్వాదశ జ్యోతిర్లింగాల దేవాలయంనకు ఆదివారం భక్తులు పోటెత్తారు. మరుపల్లి ఆలయానికి మధుపాడ, తమ్మరాయుడుపేట, పెదకాద, పరిసర ప్రాంతాలకు చెందిన భక్తులు గజపతినగరం ఆలయానికి, గజపతినగరం పురిటిపెంట పరిసర గ్రామాల నుంచి వచ్చిన భక్తులు దర్శనం చేసుకుని, భక్తిశ్రద్ధలతో అభిషేకాలు చేయించారు. దర్శనానికి వచ్చిన భక్తులు ఎటువంటి ఇబ్బందులకు గురికాకుండా ఆలయ నిర్వాహకులు పగడ్బందీగా ఏర్పాట్లు చేశారు. ముఖ్యంగా దర్శనం కోసం వచ్చిన భక్తులకు శైవ దర్శనంలో ఎటువంటి ఇబ్బందులు లేకుండా చేసిన ఏర్పాట్లలో గజపతినగరం ఎస్సై కే.కిరణ్ కుమార్ నాయుడు, తన సిబ్బందితో పాటు తాను స్వయంగా పాల్గొన్నారు.

# మల్లికార్జునుని సన్నిధిలో అన్న ప్రసాద వితరణ గావించిన సిరమ్మ




**విజయనగరం, (రాజధాని వార్తలు):** శ్రీశ్రీశ్రీ యండల మల్లికార్జున స్వామివారి ఆలయంలో జరుపబడుతున్న మహా అన్న సమారాధనలో సిరమ్మ పాల్గొని భక్తులకు అన్న ప్రసాద వితరణ గావించారు. విజయనగరం బాబా మెట్టలో గల డబల్ కాలనీలో శ్రీ శ్రీ శ్రీ ఎండల మల్లికార్జున స్వామి ఆలయంలో జరుప బడుతున్న మహా అన్నసమారాధనకు ఆలయ పూజారి పుష్కర శర్మ ఆహ్వానం మేరకు ఉమ్మడి విజయనగరం జిల్లా పరిషత్ చైర్పర్సన్ వైఎస్ ఆర్సిపి జిల్లా అధ్యక్షులు మరియు భీమిలి నియోజకవర్గం సమన్వ యకర్త మజ్జి శ్రీనివాసరావు కుమార్తె చిన్న శ్రీను సోల్జర్స్ అధ్యక్షు రాలు సిరమ్మ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా శ్రీ శ్రీ శ్రీ యండల మల్లికార్జున స్వామి వారిని దర్శించి అక్కడ జరుగుతున్న మహా అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు ప్రసాద వితరణ గావించారు. అన్నం పరబ్రహ్మ స్వరూపం" అన్నం దైవాంశ సంభూతం, ప్రాణకోటికి ఆధారమని తెలిపే సనాతన ధర్మం యొక్క నిగూఢార్థం. అన్నం లేకపోతే జీవనమే సాధ్యం కాదని, అన్నదానం అన్నింటికంటే మిన్నయని దీని అర్థం. ఆత్మ నుంచి ఆకాశం, వాయువు, అగ్ని, నీరు, భూమి, ఔషధులు మరియు చివరకు అన్నం ఉద్భవించాయని ఉపనిషత్తులు చెబుతున్నాయి. ప్రతి జీవికి అవసరమైన ఆహారాన్ని భగవంతుడే కల్పిస్తాడని, అందుకే అన్నాన్ని పారవేయకుండా పవిత్రంగా భావించాలని పెద్దలు చెబుతారు. అటువంటి పవిత్రమైన అన్న ప్రసాద వితరణ సిరమ్మ చేతుల మీదుగా జరిగింది. ఈ కార్యక్రమంలో చిన్న శ్రీను సోల్జర్స్ ఉపాధ్యక్షుడు తోట వాసు తదితరులు పాల్గొన్నారు.

# సీతంలో "ఎలక్ట్రానిక్స్‌లో కృత్రిమ మేధస్సు పాత్ర" పై ఎ.పి.ఎస్.ఎస్.డి.సి ఆధ్వర్యంలో వారం రోజుల నైపుణ్యాభివృద్ధి శిక్షణా కార్యక్రమం





**విజయనగరం, (రాజధాని వార్తలు):** స్థానిక గాజులరేగ పరిధిలో గల సీతం కళాశాలలో "ఎలక్ట్రానిక్స్‌లో కృత్రిమ మేధస్సు పాత్ర"పై ఎ.పి.ఎస్.ఎస్.డి.సి వారిచే వారం రోజుల నైపుణ్యాభివృద్ధి శిక్షణా కార్యక్రమం యొక్క మొదటి రోజు ఫిబ్రవరి 16, 2026న విజయవంతంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎం.శివ నాగరాజు, వి.ఎల్.స్.ఐ ప్రాథమిక అంశాలు ప్రాముఖ్యత, క్రమబద్ధమైన విషయాభివృద్ధి మొదలగు అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. అలాగే ఎ.జయగోపినాథ్, ఎస్.ప్రవీణ్ ఎలక్ట్రానిక్స్‌లో ఆర్టిఫిసియల్ ఇంటలిజెన్స్ పాత్ర మరియు దాని ప్రాముఖ్యత గురించి వివరంగా వివరించారు. కళాశాల డైరెక్టర్ డాక్టర్ మజ్జి శశిభూషణరావు ఢిల్లీ ఆర్టిఫిసియల్ ఇంటలిజెన్స్ శిఖరాగ్ర సమావేశం ప్రాముఖ్యత గురించి వివరించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి.వి రామమూర్తి చిప్ డిజైన్ ప్రాముఖ్యత గురించి విద్యార్థులకు తెలియచేశారు. ఈ.సి.ఈ విభాగాధిపతి డాక్టర్ టి.డి.వి.ఎ.నాయుడు వి.ఎల్.స్.ఐ ఉపకరణాలు, ధాతువు, సారాంశం మరియు మెంటర్ గ్రాఫిక్స్ గురించి విద్యార్థులకు తెలియచేసారు. ఈ కార్యక్రమంలో ఇతర అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు. ఈ శిక్షణ విద్యార్థులలో వ్యవస్థాపక దృక్పథాన్ని పెంపొందించింది మరియు వారిని ప్రేరేపించింది.

# కలెక్టరేట్ పీజీఆర్ఎస్‌కు 73 వినతులు



**పార్వతీపురం, (రాజధాని వార్తలు):** కలెక్టర్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) కార్యక్రమానికి 73 వినతులు అందాయి. ఇందులో రెవిన్యూ శాఖకు చెందినవి 25 ఉండగా, 48 వినతులు ఇతర సమస్యలకు పరిష్కారం కోరుతూ వచ్చాయి. సబ్ కలెక్టర్లు ఆర్.వైశాలి, పవార్ స్వప్నిల్ జగన్నాథ్, ప్రత్యేక ఉప కలెక్టర్ ఎస్.దిలీప్ చక్రవర్తి, డీఆర్డిఏ పీడీ ఎం సుధారాణి ఇందులో భాగస్వాములై అర్జీదారుల నుంచి వినతులను స్వీకరించారు.

**సాధారణ సమస్యలు**

కురుపాం కేటీఆర్ ఒకేషనల్ జూనియర్ కళాశాల నుంచి మీసాల జ్యోతి అర్జీని అందిస్తూ, తనకు రావలసిన తల్లికి వందనం డబ్బులు వేరే ఖాతాలో జమ అయ్యాయని, కావున కాలేజీ వారిని సంప్రదించి ఆ డబ్బును తిరిగి తన ఖాతాకు జమ చేయాలని కోరారు. పార్వతీపురం మండలం పెదబొండపల్లి ఎస్సీ కాలనీకి చెందిన నత్తల అశ్విత్ అర్జీనందిస్తూ తన తండ్రి మరణించారని, కుటుంబ పోషణ కష్టమై మందులు కొనలేని పరిస్థితుల్లో ఉన్నందున, తనకు సికిల్ సెల్ ఎనిమియా పెన్షన్ మంజూరు చేయాలని కోరారు. పార్వతీపురం మండలం తాళ్లబురుడి నుంచి సురాపాటి సోములు అర్జీని అందిస్తూ తన బిడ్డలకు బాలికా సంరక్షణ పథకం కింద బాండ్లను జారీచేశారని, అది మెచ్యూర్ అయి నాలుగేళ్లు అయినప్పటికీ, ఇంతవరకు నగదు రాలేదని ఫిర్యాదు చేశారు.

**రెవిన్యూ సమస్యలు**

ఎస్సీ కులానికి చెందిన తన భర్తకు 20 ఏళ్ల క్రితం ప్రభుత్వం డి-పట్టా కింద మంజూరు చేసిన 2.50 సెంట్ల స్థలం ఆక్రమణకు గురైందని, దానిని తిరిగి ఇప్పించాలని సీతానగరం మండలం లక్ష్మీపురం నుంచి మండంగి సుశీల కోరారు. పార్వతీపురం నుంచి గరుగుబిల్లి వినయ్ బాబు అర్జీ అందిస్తూ తన తాతకు చెందిన ఎకరా భూమి పంపకాలు చేసుకోవలసి ఉన్నందున, తాత పత్తిక జోగయ్య మరణ ధ్రువీకరణ పత్రాన్ని మంజూరు చేయాలని కోరారు. గరుగుబిల్లి మండలం చిలకాం నుంచి దాసరి సత్తమ్మ వినతి పత్రం అందిస్తూ తన తండ్రి మరణానంతరం దాఖలాపడిన భూములను జిరాయితీ భూములుగా తమకు మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, అధికార ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ బస్సులో షార్ట్ సర్క్యూట్ కలకలం



**చేజర్ల, (రాజధాని వార్తలు):** నెల్లూరు నుంచి పెంచలకోనకు వెళుతున్న ఆర్టీసీ బస్సులో సోమవారం సాయంత్రం అకస్మాత్తుగా బ్యాటరీలో షార్ట్ సర్క్యూట్ కారణంగా పొగలు చెలరేగడంతో ప్రయాణికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. బస్సు ప్రయాణంలో ఉండగానే ఇంజిన్ భాగం వద్ద నుంచి పొగలు రావడంతో డ్రైవర్ వెంటనే వాహనాన్ని ఆపాడు. అయితే ఆకస్మికంగా పొగలు వ్యాపిం చడంతో బస్సులో ఉన్న ప్రయాణికులు గందరగోళానికి గురై కిటికీల్లో నుంచి దూకి బయటకు పరుగులు తీశారు. ఈ ఘటనలో స్వల్ప గాయాలతో కొందరు బయటపడ్డారు. సమాచారం అందుకున్న సిబ్బంది అక్కడికి చేరుకుని పరిస్థితిని అదుపులోకి తీసుకున్నారు. సమయోచితంగా డ్రైవర్ స్పందించడం వల్ల పెద్ద ప్రమాదం తప్పిందని అధికారులు తెలిపారు. బస్సును పరిశీలన కోసం డిపోకు తరలించినట్లు సమాచారం. ఘటనపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# మ్యూటేషన్లపై స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేసిన జేసీ





**పార్వతీపురం, (రాజధాని వార్తలు):** భూ రికార్డుల నిర్వహణలో పారదర్శకత పెంచేందుకు, రైతుల ఇబ్బందులను తొలగించేందుకు మ్యూటేషన్ ప్రక్రియలో ఎటువంటి తప్పులు దొర్లకుండా ఉండేందుకు జాయింట్ కలెక్టర్ సి.యశ్వంత్ కుమార్ రెడ్డి స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేశారు. మ్యూటేషన్లో, రికార్డులలో దొర్లిన తప్పులను సవరణ ఎలా చేయాలో సిబ్బందికి కూలాంకుశంగా వివరించారు.

ఈ మేరకు సోమవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో విఆర్ఓలు, ఆర్ఎస్డిటీలతో జేసీ జిల్లా స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మ్యూటేషన్లలో సవరణలు రికార్డుల పరంగా పరంగా పక్కాగా ఉండాలని అన్నారు. రెవెన్యూ రికార్డులలో పేరు మార్పు లు, విస్తీర్ణంలో మార్పులు, చేర్పులు, సర్వే నంబర్ల నమోదుపై ప్రజల నుండి వస్తున్న విన్నపాలను దృష్టిలో ఉంచుకుని సిబ్బం దికి దిశానిర్దేశం చేశారు. మ్యూటేషన్ల జారీలో ఉండే సందేహాలను నివృత్తి చేసుకోవాలని, తప్పులను సరిదిద్దుకోవాలని సూచించారు. అయినప్పటికీ రికార్డుల్లో తప్పులు దొర్లితే సంబంధిత అధికారులు, సిబ్బందిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి కె.హేమలత, విఆర్ఓలు, ఆర్ఎస్డిటీలు తదితరులు పాల్గొన్నారు.

# మసీదుల వద్ద మౌలిక సదుపాయాలు కల్పించాలి



**గూడూరు, (రాజధాని వార్తలు):** మత సామరస్యానికి ప్రతీక రంజాన్ మాసం అని మసీదుల వద్ద మౌలిక సౌకర్యాలు కల్పించాలని గూడూరు మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లును టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి ఎండీ. అబ్దుల్ రహీమ్ ఆధ్వర్యంలో మైనార్టీ నాయకులు కలిసి సోమవారం కోరారు. ఈ సందర్భంగా టిడిపి జిల్లా అధికార ప్రతినిధి ముతవల్లిల కమిటీ నియోజకవర్గ అధ్యక్షులు అబ్దుల్ రహీం మాట్లాడుతూ ఈ నెల 19వ తేదీ నుండి రంజాన్ మాసం ప్రారంభం కానున్న దృష్ట్యా మసీదుల వద్ద మౌలిక వసతులు, వీధి దీపాలు, మంచినీటి వసతి కల్పించాలని కోరారు. ఉపవాసం కోసం తెల్లవారు జామున నాలుగు గంటలకే నీటి సరఫరా అం దించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. స్పందించిన కమిషనర్ మసీదుల వద్ద మౌలిక వసతులు ఏర్పాటు చేస్తానని ఇచ్చారు. అనంతరం అబ్దుల్ రహీం మాట్లాడుతూ హిందూ మత సామరస్యానికి ప్రతీకగా, కులమతాల కతీతంగా రంజాన్ మాసంలో ఇఫ్తార్ విందులో హిందూ ముస్లిం సోదరులు పాల్గొంటారని గుర్తు చేశారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత సర్వమత ప్రాధాన్యతనిస్తోందన్నారు. హిందూ సోదరుల స్మశాన వాటికలు శుభ్రం చేయడం, క్రిస్మస్‌కు ముందు క్రిస్టియన్ బరియల్ గ్రౌండ్స్ శుభ్రతకు నిధులు కేటాయించడం, అలాగే రంజాన్ మాసంలో మసీదులకు పెయింట్లు, స్మశాన వాటికల్లో క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమాలను నిర్వహిస్తున్నారని కొనియాడారు. అందులో భాగంగానే గూడూరు నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ పాశిం సునీల్ కుమార్ సూచన మేరకు కమిషనర్‌ను కలిసినట్లు ఆయన తెలిపారు. టీడీపీ గూడూరు పట్టణాధ్యక్షులు పులిమి శ్రీనివాసులు మాట్లాడుతూ గూడూరు పురపాలక సంఘ పరిధిలో ఉన్న అన్ని మసీదులు, ముస్లిం వార్డుల్లో పారిశుధ్య కార్మి కులు ప్రత్యేక చొరవ తీసుకునేలా చర్యలు తీసుకోవాలని కమిషనర్‌ను కోరామన్నారు. దీనికి కమిషనర్ సానుకూలంగా స్పందించారని కృతజ్ఞతలు తెలిపారు. పట్టణ ముస్లిం ప్రజలకు ముందస్తు రంజాన్ మాసం శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ముతవల్లి కమిటీ సభ్యులు ఎండీ. జీలానీ బాషా, పులిమి శ్రీనివాసులు, అలీ హుస్సేన్ భాయ్, ఎండీ. నాజర్, సద్దాం హుస్సేన్, అలీ ముత్తుజ, ఔరంగ్ బాషా, ఎస్దాని భాయ్, జన్నత్, తదితరులు పాల్గొన్నారు.

# సుబ్రహ్మణ్యం రెడ్డికి ఘన సత్కారం



**గూడూరు, (రాజధాని వార్తలు):** ప్రతిష్టాత్మకమైన భరత్ భూషణ్ సన్మాన అవార్డును పాఠశాల కరస్పాండెంట్ బుస్తారెడ్డి శ్రీకాంత్ రెడ్డి అందుకున్న విషయం అందరికీ తెలిసిందే. ఈ క్రమంలో భాగంగా సోమవారం పాఠశాలలో అవార్డు అందుకున్న సందర్భంగా సంబరాలు జరుపుకున్నారు. పాఠశాలలో విద్యార్థులు ఉపాధ్యాయులు మిఠాయిలు పంచుకున్నారు. పాఠశాలకు ఈ అవార్డు రావ డానికి ముఖ్య కారకుడైన పాఠశాల ఎండి బుస్సారెడ్డి సుబ్రహ్మణ్యం రెడ్డిని గూడూరు ప్రైవేట్ స్కూల్ అసోసియేషన్ యాజమాన్యం ఎంతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ మాట్లాడుతూ గ్రామీణ స్థాయిలో సిటీలకు ధీటుగా ఉన్నత విలువలతో కూడిన విద్యను అందించాలని దృక్పథంతో లిటిల్ ఏంజెల్స్ పాఠశాలను తన తండ్రి పాఠశాల ఎండి బుస్సా రెడ్డి సుబ్రమణ్యం రెడ్డి స్థాపించారని నాటినుండి నేటి వరకు ఆయన ఆయన అడుగు జాడలలో నడుస్తూ పాఠశాలను ఉన్నతంగా తీర్చి తీర్చిదిద్దడమే కాకుండా నేటి అధునాతన సాంకేతిక అంశాలు తో విద్యను నిష్ణాతులైన ఉపాధ్యాయులచే విద్యార్థులకు బోధించడం వలన దేశస్థాయిలో తమ పాఠశాల నేడు ప్రత్యేక గుర్తింపు సాధించిందని ఆయన పేర్కొన్నారు. దీనికి ముఖ్య కారణం తన తండ్రి సుబ్ర హ్మణ్యం ఎదిగే ఈ ఘనత దక్కుతుందని ఆయన అందుబాటులో లేని క్రమంలో తాను ఈ అవార్డును అందుకోవడం జరిగిందన్నారు. నేడు పాఠశాలలో సంబరాలు జరుపుకోవడం ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యం తన తండ్రి సన్మానం చేసి అభినందనలు తెలపడం తనకెంతో సంతోషదాయకంగా గర్వంగా ఉందన్నారు. తమ పాఠశా లకు ఇప్పటివరకు ఎన్నో అవార్డులు లభించిన భరత్ భూషణ్ సన్మాన అవార్డు మాత్రం ఎంతో ప్రత్యేకమైనదన్నారు. ఇందుకు సహకరించిన ఉపాధ్యాయులకు, విద్యార్థులకు ప్రత్యేక కృతజ్ఞులు తెలుపుతున్నామన్నారు. ఇదే ఉత్తేజంతో మునుముందు మరెన్నో ప్రతిష్టాత్మకమైన అవార్డులు పాఠశాల కైవసం చేసుకునే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని విద్యార్థులు మరింత చదువులలో రాణించేందుకు కష్టంతో కాకుండా ఇష్టంతో చదవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సుధేష్ణ ప్రిన్సిపల్ నమశ్శివాయ, హెడ్మాస్టర్ సురేష్ ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు ఉన్నారు.



# చెరువులో ఇద్దరు యువకులు గల్లంతు ఒకరు మృతి

**వరదయ్యపాలెం, (రాజధాని వార్తలు):** మండలంలోని అంబూరు చెరువులో వరికోత మిషన్ డ్రైవర్‌లు ఇద్దరు చెరువులో కాళ్ళు కడుక్కోడానికి తూము వద్ద దిగి కాళ్లు కడుగుతుండగా ప్రమాదవశాత్తు చెరువులో పడిపోయారు. ఒకరికి ఈత రావడంతో కష్టం మీద ఒడ్డుకు చేరాడు. ఒడ్డుకు చేరిన వ్యక్తి నీరు ఎక్కువగా తాగడంతో 108 ద్వారా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మరొక వ్యక్తి నీటిలో పూర్తిగా కనపడకుండా నీటిలో మునిగిపోయాడు. సమాచారం అందుకున్న పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. గల్లంతయిన వ్యక్తి నీటిలో మునిగి మృతి చెందాడు. మృతి చెందిన శ్రీహరి వాకాడుకు చెందిన వారిని గుర్తించారు. పోస్ట్‌మార్టం నిమిత్తం ప్రభుత్వ హాస్పిటల్‌కి తరలించి పోలీసులు కేసు నమోదు చేశారు.

rajadhanivartalu.com



# సంపాదకీయం

## సర్దుకుపోవటమే మనకు శాపమా!?

కష్టకాలం అందరికీ ఉంటుంది. ఇష్టకాలమే ఉండాలని అందరమూ కోరుకుంటాం. నిజజీవితంలో అది సాధ్యంకాదు. ఇష్టకాలంలో కంటే కష్టకాలంలోనే వ్యక్తికైనా దేశానికైనా భవిష్యత్తును కొత్తదారుల్లో నడిపే అవకాశాలు వస్తాయి. వాటిని అందిపుచ్చుకోవటంతోనే నాయకత్వపటిమ వెల్లడవుతుంది. సమాజంలోని పైవర్గాల నిజస్వభావమూ అర్థమవుతుంది. మనం మోయలేని రీతిలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధించిన వాణిజ్య సుంకాలు ఇటీవల ఎన్నడూ చూడని కష్టకాలాన్ని సృష్టించాయి. ఎక్కువ సంఖ్యలో శ్రామికులకు ఉపాధినిచ్చే అనేక రంగాలు అధిక సుంకాలతో సతమతమైపోయాయి. సుంకాల వ్యవహారాల్లో ఏర్పడిన విపత్కర పరిస్థితి ఎటు దారితీస్తోందోనన్న ఆందోళన అధికమైపోయింది. ప్రత్యక్ష విదేశీ పెట్టుబడులు, డిజిటల్ టెక్నాలజీలు, ఫార్మా, ఐటీరంగాలు, సైనికసహకారాలు, ఎగుమతులు మాత్రమేగాక ఇంకా అనేక విషయాల్లో అమెరికాపై ఆధారపడటం మూడున్నర దశాబ్దాల్లో మనకు విపరీతంగా పెరిగిపోయింది. మన దేశం అమెరికాకు డిజిటల్ కాలనీగా మారిపోతోందన్న వ్యాఖ్యలు ఈ మధ్య ఎక్కువవుతున్నాయి. ట్రంప్ యంత్రాంగం సృష్టించిన అనిశ్చితి, భారత్‌ను ఉద్దేశించి పలికిన చిన్నబుచ్చే మాటలు మనం అనుసరిస్తున్న విధానాలపై ఎన్నో ప్రశ్నలను లేవనెత్తాయి. ఈలోగా భారత్-అమెరికా వాణిజ్య ఒప్పందం తెర మీదకు వచ్చింది. పాత ప్రశ్నలు చల్లారకముందే కొత్త ప్రశ్నలు తలెత్తాయి. వీటికి జవాబులివ్వలేక ప్రభుత్వం ఉక్కిరిబిక్కిరి అవుతోంది. ఎవరి దగ్గర నుంచి ఏది కొనాలి? దిగుమతులపై పన్నులెంత ఉండాలి? ఏ వస్తువులను దేశంలోకి అనుమతించాలి? అన్నవి ఒక దేశానికుండే స్వయం నిర్ణయాత్మక అధికారాలుగా, సార్వభౌమిక హక్కులుగా భావిస్తాం. వీటికి భంగం కలిగించే రీతిలో అమెరికా-భారత్ వాణిజ్య ఒప్పందం ఉండబోతోందన్న విమర్శలను ఒకపట్టాన కొట్టేయలేని పరిస్థితే కనపడుతోంది. వాణిజ్య ఒప్పందానికి సంబంధించి భారత్ అంగీకరించిన షరతులు ఇవేనంటూ ట్రంప్ తన సోషల్ మీడియా 'ట్రూత్'లో ప్రకటించిన తర్వాత ఉపశమనంలేని ఉక్కపోత వాతావరణం నెలకొంది. ఒప్పందంలోని ఇబ్బందికర షరతుల నుంచే ఈ ఉక్కపోత వస్తోందని స్పష్టమవుతున్నా అది తాత్కాలికమేననీ, త్వరలో అంతా సర్దుకుపోతుందనీ, జరిగిందంతా మంచేననీ సమాధానపడటానికే ఎక్కువ ఆస్కారం ఉంది. దీనికి మూలం పాలకపార్టీ ఎప్పటి నుంచో నమ్మే భావాల్లో కూడా ఉంది. అన్ని కీలక నిర్ణయాలనూ ప్రభావితం చేస్తోన్న 10శాతం పైస్థాయి తరగతి ప్రజల మనస్తత్వం కూడా దానికి కారణమవుతోంది. మనకు స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత అమెరికా అనుకూలతను ప్రదర్శించే రాజకీయపార్టీలు చాలా తక్కువగా ఉండేవి. వాటిల్లో ప్రధానమైంది జనసంఘ్ పార్టీ. ఈనాటి బీజేపీకి మాతృసంస్థ అయిన జనసంఘ్ అమెరికా అనుకూలతనే ఎక్కువగా ప్రదర్శించేది. ఆ దేశం అనుసరించే స్వేచ్ఛావాణిజ్య విధానాల్లాంటివే దేశంలో అమలు చేయాలని డిమాండు చేసేది. సామ్యవాద ఆదర్శాలనూ, విధానాలనూ విదేశీ సిద్ధాంతాలుగానూ, వాటితో దేశ సాంస్కృతిక జీవితానికి ప్రమాదం వస్తుందనీ ప్రకటించేది. రాజకీయ అవసరాల కోసం అమెరికా అనుకూలతను కొన్ని సందర్భాల్లో కొంత తగ్గించుకోటానికీ ప్రయత్నాలను చేసింది. సోషలిజానికీ, క్యాపిటలిజానికీ మధ్యేమార్గంగా ఉండే విధానాలనూ జనసంఘ్ నేతలు ప్రకటించారు. అవన్నీ పెద్ద ప్రభావాన్ని చూపలేదు. మందిర్-మండల్ రాజకీయాలతో వాటి ప్రభావాలు పూర్తిగా తగ్గిపోయాయి. సరిగ్గా అప్పుడే దేశంలో సరళీకృత ఆర్థిక విధానాలు మొదలయ్యాయి. జనసంఘ్, బీజేపీలు ఎప్పటి నుంచో కోరుకున్న విధానాలను పీవీ నరసింహారావు నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అమల్లోకి తీసుకు వచ్చింది. 1990ల నుంచి అన్నివిధాలుగా అమెరికా వైపే మొగ్గినా ఇబ్బందులు తొలగిపోలేదు. భారత్ అవసరాలకు ప్రాధాన్యం ఎప్పుడూ సరిగ్గా దక్కలేదు. ఇరాన్ నుంచి సహజవాయువును చౌకగా పొందటానికి ఎన్నో ఏళ్లపాటు చేసిన ప్రయత్నాలకు అమెరికా గండికొట్టింది. 3000 కిలో మీటర్ల పొడవునా పైపులు వేసి సహజ వాయువు తీసుకు రావటానికి ఇరాన్- పాకిస్థాన్- భారత్‌ల మధ్య చర్చలు కొలిక్కి వచ్చే సమయానికి అట్లా జరగటానికి వీల్లేదని ఆదేశిస్తే దాన్ని వదులుకోవాల్సి వచ్చింది. అనుకున్నట్లుగా ఆ సహజ వాయువు వచ్చి ఉంటే మన అవసరాలు చాలా తీరేవి. చాలాచోట్ల ఇంటింటికీ వంటగ్యాస్ సరఫరా అయ్యేది. కంప్రెస్డ్ నేచురల్ గ్యాస్ కొరత లేకుండా దొరికేది. ఎన్నో పరిశ్రమలకు ఇంధన అవసరాలు తీరేవి. రైతులకు ఎరువుల లభ్యతా పెరిగేది. ఆ తర్వాత చమురు దిగుమతులనూ ఆపేయాల్సి వచ్చింది. ఒకప్పుడు మన చమురు అవసరాల్లో 17 శాతం వరకూ ఇరానే తీర్చేది. రష్యా నుంచి చమురు కొనుగోళ్లను భవిష్యత్తులో ఏ రూపంలో కొనుగోలుచేసినా అపరాధసుంకం వెంటనే అమల్లోకి వస్తుందనీ ట్రంప్ స్పష్టంచేశారు. ఈ షరతుకు అంగీకరించారా? లేదా? అన్న విషయానికి ఇప్పటికీ ప్రభుత్వం సూటిగా సమాధానం చెప్పలేదు. దీంతో ఒత్తిడులకు లొంగిపోయిందనే విమర్శలకు బలం చేకూరింది. ఇక అమెరికా నుంచి వచ్చే అనేక వ్యవసాయ, పారిశ్రామిక ఉత్పత్తులపై సుంకాలను భారత్ గణనీయంగా తగ్గించనున్నదని కూడా ట్రంప్ ముందుగా ప్రకటించేశారు. ఆ తర్వాత విడుదలైన సంయుక్త ప్రకటన, ఒప్పందానికి సంబంధించి రూపొందిన ప్రాతిపదిక పత్రంలో కూడా ట్రంప్ చెప్పినవే ఉన్నాయి. వచ్చే అయిదేళ్లలో 500 బిలియన్ల విలువైన ఉత్పత్తులను భారత్ కొనుగోలు చేస్తుందని హామీ ఇవ్వటం కూడా వివాదాలకు కారణమైంది. అది హామీ కాదు ఆకాంక్ష అని తర్వాత మాటమార్చినా అనుమానాలు తొలగలేదు.

# ప్రతి ఇంటికి త్రాగునీరు - ప్రతి ఎకరానికి సాగునీరు

# కూటమి ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే పంతం నానాజీ

### - కరపలో జల జీవన్ మిషన్ వాటర్ హెడ్ ట్యాంక్ ప్రారంభం





**కరప, (రాజధాని వార్తలు):** రాష్ట్రంలోని ప్రతి గ్రామానికి, ప్రతి ఇంటికి శుద్ధమైన త్రాగునీరు, ప్రతి ఎకరానికి సాగునీరు అందించడమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే పంతం నానాజీ స్పష్టం చేశారు. మండల కేంద్రం కరప నీలయ్య తోటలో జలజీవన్ మిషన్ ద్వారా ఇంటింటికి కొళాయి పథకంలో భాగంగా రూ.134.30 లక్షల వ్యయంతో నిర్మించిన నూతన వాటర్ హెడ్ ట్యాంక్‌ను ఎమ్మెల్యే నానాజీ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా నానాజీ మాట్లాడుతూ ప్రజలకు శుద్ధమైన త్రాగునీరు అందించడం ప్రభుత్వ ప్రధాన కార్యక్రమమని తెలిపారు. కరప మండలంలో మొత్తం 26 ఓహెచ్ఆర్ వాటర్ ట్యాంకులు నిర్మించి, 74 కిలోమీటర్ల మేర పైప్‌లైన్లు వేసి 6,400 కొళాయి కనెక్షన్లు అందించామని చెప్పారు. కరప గ్రామంలో 8 కిలోమీటర్ల పైప్‌లైన్ ద్వారా 550 కుళాయి కనెక్షన్లు ఇవ్వనున్నట్లు వివరించారు. గ్రామాల్లో సంవత్సరాలుగా కొనసాగుతున్న నీటి కొరత సమస్యను పూర్తిగా నివారించేందుకు అవసరమైన అభివృద్ధి పనులు చేపడుతున్నామని తెలిపారు. వేసవికాలంలో వ్యవసాయానికి సాగునీరు కొరత రాకుండా మండలానికి అనుగుణంగా ప్రత్యేక ప్రణాళికలు అమలు చేస్తున్నామని, అవసరమైన చోట మురుగు కాలువలపై క్రాస్ బండ్లు నిర్మిస్తామని పేర్కొన్నారు. గొర్రిపూడిలో లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా సాగునీరు అందిస్తున్నామని, ఇరిగేషన్ ఉన్నతాధికారులతో సమన్వయం చేసి ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

పర్యటనలో భాగంగా సమీపంలోని అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించిన ఎమ్మెల్యే అక్కడి పరిస్థితులను పరిశీలించి, విద్యార్థులతో ముచ్చటించారు. వారు నేర్చుకుంటున్న విధానంపై వివరాలు అడిగి తెలుసుకుని సంతృప్తి వ్యక్తం చేశారు. కాకినాడ రూరల్ పరిధిలోని ప్రతి అంగన్వాడీ భవనానికి చుట్టూ ప్రహారి గోడ నిర్మించి, అవసరమైన మౌలిక వసతులు కల్పిస్తామని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పెంకే శ్రీనివాస్ బాబా, నూరుకుర్తి వెంకటేశ్వరరావు, చప్పిడి వెంకటేశ్వరరావు, నల్లే ప్రసన్న, కడలి ఈశ్వరి, బోగిరెడ్డి కొండబాబు, ముద్రగడ రమేష్, బండారు మురళి, యాళ్ల పండు, వెంకన్న చౌదరి, సైనవరపు శంకర్, దేవు వెంకన్న, పుణ్యమంతుల సత్యనారాయణ (పీజీ), వెలుగుబంటుల సూర్యనారాయణ మూర్తి (సూరిబాబు), మెండు గోవింద్, సుబ్బారావు, దూడల నారాయుడు, యాళ్ల వీర వెంకట సత్య నారాయణ (పండు), బత్తుల సతీష్, వీరంరెడ్డి ముత్యాలరావు, అన్నవరం, రెడ్డి లోవరాజు, గోన అంజి, పేపకాయలు పవన్ కుమార్ (అంజి), దేవిశెట్టి చంద్రశేఖర్ తదితరులు, అధికారులు పాల్గొన్నారు.

# సంక్షేమ వసతి గృహాలు, రెసిడెన్షియల్ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించాలి





**అమలాపురం, (రాజధాని వార్తలు):** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో సంక్షేమ వసతి గృహాలు రెసిడెన్షియల్ పాఠశాలలో ఆరోగ్య స్థితిగతులు, జీవన ప్రమాణాలు మెరుగుపడేలా టాస్క్ ఫోర్స్ టీం సభ్యులను పర్యవేక్షణ వ్యవస్థ ఉండాలని జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్ సూచించారు. సోమవారం కలెక్టరేట్‌లో జిల్లా స్థాయి టాస్క్ ఫోర్స్ టీంసభ్యులతో కమిటీ చైర్మన్, జిల్లా కలెక్టర్ అధ్యక్షతన కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించారు. రెగ్యులర్ నాయకత్వంలో జిల్లా స్థాయి ఉమ్మడి కార్యాచరణ కమిటీని 8 శాఖల అధికారులతో నియమించడం జరిగిందన్నారు. జిల్లా కలెక్టర్ మార్గదర్శకత్వంలో జిల్లా స్థాయిలో నిపుణులతో కూడిన జిల్లాస్థాయి టాస్క్‌ఫోర్స్ కమిటీని ఏర్పాటు చేశామన్నారు. ఈ టాస్క్‌ఫోర్స్ తొలి సమావేశం నిర్వహించిన అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆశయ సాధన సిద్ధిగా ప్రతి శనివారం ఒక సంక్షేమ వసతి గృహం ఒక రెసిడెన్షియల్ పాఠశాలను తనిఖీచేసి చెక్ లిస్ట్ ప్రకారం వసతులు ఉన్నది లేనిది గుర్తించి లోపాలున్నట్లయితే నివేదిక రూపంలో జిల్లా కలెక్టర్ కార్యాలయానికి నివేదించాలన్నారు. ముఖ్యంగా సంక్షేమ హాస్టళ్లు, నివాస సంస్థలు, పాఠశాలలు మరియు ఇతర దుర్బల ప్రాంతాలలో సంక్రమణ వ్యాధుల నివారణ, ముందస్తు గుర్తింపు సకాలంలో ప్రతిస్పందన కోసం జిల్లా స్థాయిలో ప్రభావవంతమైన అంతర్-విభాగ సమన్వయం ద్వారా వన్ హెల్త్ విధానాన్ని బలోపేతం చేయడం టాస్క్‌ఫోర్స్ కమిటీ యొక్క ముఖ్య సిఫార్సులలో ఒకటన్నారు. జాయింట్ ఇన్‌స్పెక్షన్ కమిటీ సంక్షేమ హాస్టళ్లు ఇతర నివాస సంస్థలలో క్రమం తప్పకుండా ఆకస్మిక తనిఖీలను నిర్వహిస్తూ ఆరోగ్య ప్రమాణాలను పరిశుభ్రత ప్రమాణాలను మెరుగుపరచాలన్నారు. ప్రతి శాఖ ఆదేశానికి సంబంధించి నిర్వచించిన చెక్‌లిస్ట్‌ను ఉపయోగించి తనిఖీలు నిర్వహించాలన్నారు. వీటన్నింటినీ క్రోడీకరించి రాష్ట్ర స్థాయికి నివేదించడం జరుగుతుందన్నారు. ఆయా లోపాలను సరిదిద్దడానికి అవసరమైన చర్యలను ప్రభుత్వ పరంగా తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధిక శాఖ అధికారి ఎం దుర్గారావు దొర, పంచాయతీ రాజ్ ఎస్సీ పులి రామకృష్ణారెడ్డి, ఆర్డబ్ల్యూఎస్ ఎస్సి రాజన్ జిల్లా సాంఘిక సంక్షేమ సాధికారత అధికారిని ఈ జ్యోతిలక్ష్మి దేవి, డిపిఓ శాంత లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# సహకార సంఘాల ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలి

**గూడూరు, (రాజధాని వార్తలు):** సహకార సంఘాలలో పని చేస్తున్న వారికి జీత భత్యాలు వేతన సవరణలు, పదోన్నతలు, పదవీ విరమణ తదితర సమస్యలను పరిష్కరించే విధముగా ప్రభుత్వం దృష్టికి తీసుకెల్లాలని పిఏసిఎస్ ఎంప్లాయిస్ అసోసియేషన్ సభ్యులు గూడూరు శాసన సభ్యులు, పాశిం సునీల్ కుమార్‌ను కలసి వినతిపత్రంను అందించారు. స్పందించిన ఎమ్మెల్యే సునీల్ కుమార్ మీ సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లి నీకు న్యాయం జరిగే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యేకు వినతి పత్రం ఇచ్చిన పిఏసిఎస్ అసోసియేషన్ నాయకులు రాజనేని రామయ్య నాయుడు వై నారాయణ నారాయణ రెడ్డి



రాధాకృష్ణ తదితరులు ఉన్నారు.

# కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయంలో భారీ అన్నదానం



**సామర్లకోట, (రాజధాని వార్తలు):** సామర్లకోట మండలం హుస్సేన్ పురం గ్రామంలో వెంచేసిన శ్రీ అన్నపూర్ణ సమేత కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయం వద్ద మహాశివరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని భారీ అన్నదాన కార్యక్రమాన్ని సోమవారం చేపట్టారు. ఈ కార్యక్రమాన్ని తెదేపా జిల్లా ఉపాధ్యక్షులు నిమ్మకాయల రంగనాగ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాశివుని దయ వల్ల మన పెద్దాపురం నియోజవర్గం ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలని, నియోజక వర్గంలో అభివృద్ధి పనులు కొనసాగుతూ ఉండాలని, స్వామివారి దీవెనలు ఎల్లప్పుడూ మనపై ఉండాలనికోరుకుంటున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో వేల సంఖ్యలో ప్రజలు పాల్గొని స్వామివారి అన్నప్రసాదాన్ని స్వీకరించారు. కార్యక్రమంలో గ్రామ నాయకులు చల్లా బుజ్జి, ఆలయ కమిటీ నాయకులు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆత్మ విశ్వాసంతో పరీక్షలకు సిద్ధం కావాలి



**సామర్లకోట, (రాజధాని వార్తలు):** మార్చి 16వ తేదీ నుండి జరగనున్న పదో తరగతి పబ్లిక్ పరీక్షలకు విద్యార్థులు ప్రణాళికాబద్ధంగా, ఆత్మవిశ్వాసంతో సన్నద్ధం కావాలని సామర్లకోట మండల విద్యాశాఖాధికారి నిమ్మకాయల లక్ష్మీ తులసి పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక పిఎం శ్రీ బచ్చు ఫౌండేషన్ మున్సిపల్ హైస్కూల్ అయోధ్య రామపురంలో పదో తరగతి విద్యార్థుల ప్రత్యేక తరగతులను ఆమె ఆకస్మికంగా తనిఖీ చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులు పరీక్షలపై భయం లేకుండా, ఆత్మవిశ్వాసంతో రాయడానికి ప్రభుత్వం 100 రోజుల ప్రణాళిక అమలు చేస్తుందని, రోజు వారీ పరీక్షల్లో విద్యార్థులు తమ ప్రగతిని బేరీజు వేసుకొని ఎప్పటికప్పుడు సందేహ నివృత్తి చేసుకోవాలని సూచించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు తోటకూర సాయి రామకృష్ణను అడిగి పదో తరగతి విద్యార్థుల ప్రగతిని సమీక్షించి సంతృప్తి వ్యక్తం చేశారు. రానున్న నాలుగు వారాలు విద్యార్థులకు టీచర్లకు చాలా కీలకమని నూరు శాతం ఉత్తీర్ణత సాధనకు ప్రణాళిక బద్ధంగా కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టీచర్లు బిఆర్ఎస్ శివకుమార్, సి హెచ్ లక్ష్మీ దుర్గ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ముగిసిన సప్తాహ మహోత్సవాలు



**కాజులూరు, (రాజధాని వార్తలు):** కాజులూరు మండలం ఆర్యవటం గ్రామం ముత్తా వరి గరువు రామాలయంలో గత వారం రోజులుగా జరుగుతున్న సప్తాహ మహోత్సవములు ఘనంగా ముగిసాయి. సామరసత సేవ ఫౌండేషన్ మండల కన్వీనర్ కంచి గోవిందరాజు గ్రామస్తులు సంయుక్త ఆధ్వర్యంలో శివరాత్రి సందర్భంగా ఏర్పాటు చేసిన సప్తాహ మహోత్సవ కార్యక్రమం సోమవారం ముగిసాయి. ఈ సందర్భంగా గోవిందరాజు మాట్లాడుతూ గ్రామ ప్రజలు అందరూ సహాయ సహకారాలతో నిర్విరామంగా ఏడు రోజులపాటు చుట్టుపక్కల గ్రామాల నుండి భజన బృందాలు వచ్చి రాత్రి పగలు భగవన్నామ సంకీర్తనలతో భక్తులను పులకింపచేశారన్నారు. ప్రతి ఒక్కరు దైవ నామస్మరణ వల్ల మానసిక ప్రశాంతతను పొందటమే గాక ఇటువంటి మహోత్కరమైన దైవ కార్యాలలో పాల్గొనడం ఆ పరమేశ్వరుని కృపకు పాత్రులు అవుతారని అన్నారు. కాగా సోమవారం ఐదువేల మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చుట్టుపక్కల గ్రామాల ప్రజలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన పెంచుకోవాలి

**గూడూరు, (రాజధాని వార్తలు):** విద్యార్థులు తమ సృజనాత్మ కతను పెంపొందించుకునేందుకు సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన పెంచుకోవాలని గూడూరు నారాయణ ఇంజనీరింగ్ కళాశాల ఈసీ ఈ విభాగాధిపతి డాక్టర్ నీరజ పేర్కొన్నారు. సోమవారం గూడూరు నారాయణ ఇంజనీరింగ్ కళాశాలలో వరల్డ్ రేడియో డే సందర్భంగా ఈసీఈ విభాగం ఆధ్వర్యంలో "రేడియో, కృత్రిమ మేధస్సు" అనే అంశంపై వ్యాసరచన పోటీని ఈసీఈ విభాగాధిపతి డాక్టర్ నీరజ అధ్యక్షత న నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రేడియో కమ్యూనికేషన్ రంగం ఆధునిక కృత్రిమ మేధస్సు సాంకేతికతతో కలిసిపోతూ కొత్త మార్గాలను సృష్టిస్తోందని తెలిపారు. విద్యార్థులు సాంకేతిక పరిణామాలపై లోతైన అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ విశ్వక్సేన రెడ్డి మాట్లాడుతూ, విద్యార్థులు తరగతి గదిలో నేర్చుకున్న జ్ఞానాన్ని వాస్తవ ప్రపంచంలో అన్వయించుకోవడం ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. ఇలాంటి వ్యాసరచన పోటీలు వారి ఆలోచనా శక్తిని, విశ్లేషణ సామర్థ్యాన్ని పెంచుతాయని తెలిపారు. మేనేజ్మెంట్ సెక్రటరీ వై.వినయ్ కుమార్, డైరెక్టర్ డాక్టర్ బి.దత్తాత్రేయ శర్మ విద్యార్థులను అభినందిస్తూ, సాంకేతిక రంగంలో నిరంతరం అభివృద్ధి చెందుతున్న కృత్రిమ మేధస్సు, కమ్యూనికేషన్ వ్యవస్థలపై అవగాహన కలిగి ఉండడం కాలానుగుణ అవసరమని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి అకాడమిక్ కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ వ్యాసరచన పోటీలో ఈసీఈ విభాగం విద్యార్థులు 97 మంది పాల్గొన్నారు ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఈవెంట్ కో ఆర్డినేటర్ యం.దివ్యవాణి, అధ్యాపకులు. ఏ.ఓ కొండారెడ్డి అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

# రిలీజ్ ఫైట్.. 'టాక్సిక్' టీమ్‌లో అసహనం?



రెండు సంచలన చిత్రాలు ఒకే రోజు బరిలోకి దిగితే అది ప్రేక్షకులకు ఓ ఫెస్టివెల్‌లా ఉంటుంది కానీ మేకర్స్‌కి మాత్రం చాలా ఇబ్బందికరంగా ఉంటుంది. ఇప్పుడు ఇదే పరిస్థితిని యష్ 'టాక్సిక్' టీమ్ ఎదుర్కొంటోంది. బాలీవుడ్ క్రేజీ హీరో రణ్‌వీర్‌సింగ్ కథానాయకుడిగా నటిస్తున్న హైలీ టాక్ట్ స్పై యాక్షన్ డ్రామా -ధురంధర్ 2 ది రివేంజ్-. గత ఏడాది డిసెంబర్‌లో విడుదలై సంచలనం సృష్టించిన 'ధురంధర్' మూవీకిది సీక్వెల్. రాకంటెంట్‌తో విడుదలై ప్రపంచ వ్యాప్తంగా హాట్ టాపిక్‌గా మారి బాక్సాఫీస్ వద్ద రికార్డు స్థాయి వసూళ్లని రాబట్టింది. దీంతో దీనికి సీక్వెల్‌గా రూపొందుతున్న 'ధురంధర్ 2: ది రివేంజ్'పై అంచనాలు తారా స్థాయికి చేరుకున్నాయి. ఈ మూవీని మార్చి 19న బారీ స్థాయిలో పాన్ ఇండియా మూవీగా రిలీజ్ చేస్తున్నారు. ఇదే రోజున రాకింగ్ స్టార్ యష్ నటించిన 'టాక్సిక్' రిలీజ్ అవుతోంది. ఉత్తరాదిలో గుడిపడ్వా, దక్షిణాదిలో ఉగాది సెలవులు ఉండటంతో ఈ రెండు సినిమాలకు బాగా కలిసి వస్తుందని భావించి రెండు సినిమాల మేకర్స్ మార్చి 19ని ఫైనల్ చేసుకున్నారు. ఇదే డేట్‌కు అడివి శేస్ డెకాయిట్‌ని రిలీజ్ చేయాలనుకున్నారు. అయితే అదే సమయంలో 'ధురంధర్ 2' రిలీజ్ అవుతోందని తెలిసి దాన్ని పోస్ట్ పోన్ చేశారు. ఈ నేపథ్యంలోనే యష్ నటిస్తున్న భారీ పాన్ ఇండియా మూవీ 'టాక్సిక్' రిలీజ్ కూడా వాయిదా పడుతుందనే వాదనలు వినిపించాయి. అయితే టీమ్ మాత్రం వెనక్కి తగ్గడానికి, తమ సినిమా విడుదలని వాయిదా వేయడానికి ఇష్టపడటం లేదు. అనుకున్న ప్రకారయే 'ధురంధర్ 2' వచ్చానా 'టాక్సిక్'ని రిలీజ్ చేయాలని ఫిక్స్ అయ్యారు. 'ధురంధర్ 2' పోటీ కారణంగా, దానిపై ఉండే క్రేజ్‌ని దృష్టిలో పెట్టుకుని టాక్సిక్ రిలీజ్‌ని యష్ వాయిదా వేస్తాడని అంతా అనుకున్నారు కానీ ఇందుకు యష్ ఏమాత్రం సిద్ధంగా లేదని ఇన్‌సైడ్ టాక్. 'టాక్సిక్' రిలీజ్ డేట్‌ని మేకర్స్ డిసెంబర్‌లోనే ప్రకటించారు. అయితే అదే డేట్‌ని 'ధురంధర్ 2' కూడా లాక్ చేయడంతో అడివి శేష్ తరహాలో యష్ కూడా వెనక్కి తగ్గుతాడని, పోటీ నుంచి తప్పుకుంటాడని అంతా అనుకున్నారు కానీ అది జరగదని తెలుస్తోంది. కారణం 'కేజీఎఫ్' రిలీజ్ తరువాత యష్ సినిమా కోసం అభిమానులు, సినీ లవర్స్ ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఈ నేపథ్యంలో ధురంధర్ 2 కోసం రిలీజ్ డేట్‌ని మార్చడం వారిని తీవ్ర ఆగ్రహానికి గురి చేస్తుందని ట్రేడ్ వర్గాలు అంటున్నాయి. సంప్రదించకుండానే ధురంధర్ 2 రిలీజ్ డేట్‌ని బాలీవుడ్ మేకర్స్ ప్రకటించడం టాక్సిక్ ప్రొడ్యూసర్స్‌ని తీవ్ర అసహనానికి గురి చేసినట్టుగా తెలుస్తోంది. ముందుగా రిలీజ్ డేట్‌లపై రెండు సినిమాలకు సంబంధించిన మేకర్స్ చర్చించుకుని ఉంటే ఈ సమస్య వచ్చి ఉండేది కాదని కొంత మంది అంటున్నారు. అయితే దక్షిణాదిలో ఓ స్టార్ సినిమా రిలీజ్ అవుతోందంటే అదే సమయంలో మరో స్టార్ సినిమా రిలీజ్ కాదు. ఇద్దరి సినిమాలు క్లాష్ కాకుండా ముందు కూర్చుని సమన్వయం చేసుకుంటారు. కానీ ఇలాంటి వాతావరణం బాలీవుడ్‌లో లేదు. అందు వల్లే టాక్సిక్‌ని లెక్కలోకి తీసుకోకుండా ధురంధర్ 2 మేకర్స్ రిలీజ్ డేట్‌ని ప్రకటించారని కొంత మంది వాదిస్తున్నారు. ఓవరాల్‌గా ధురంధర్ 2 మార్చి 19న రిలీజ్ అవుతూ తమ సినిమాకు పోటీపడనుండటం టాక్సిక్ మేకర్స్‌ని ఇరిటేట్ చేస్తోందని ఇన్‌సైడ్ టాక్.

# చిన్న సినిమాకు అదిరిపోయే కలెక్షన్లు




టాలీవుడ్‌లో కంటెంట్ ఆధారిత ప్రేమ కథలకు ప్రేక్షకుల ఆదరణ ఎప్పుడూ ప్రత్యేకంగానే ఉంటుంది. ఆ జాబితాలో తాజాగా చేరిన చిత్రం కపుల్ ఫ్రెండ్లీ. సంతోష్ శోభన్, మానస వారణాసి జంటగా నటించిన ఈ హార్ట్ టచింగ్ లవ్ స్టోరీ బాక్సాఫీస్ వద్ద మంచి కలెక్షన్లతో దూసుకెళ్తోంది. రిలీజైన మొదటి మూడు రోజుల్లోనే ప్రపంచ వ్యాప్తంగా రూ. 5.42 కోట్ల గ్రాస్ కలెక్షన్లు సాధించడం ద్వారా ఈ సినిమా తన సత్తాను చాటుకుంది. ఒక చిన్న సినిమాకు రూ.5.42 కోట్ల గ్రాస్ అంటే చిన్న విషయమేమీ కాదు. ఈ మూవీలో సెన్సిటివ్ లవ్ స్టోరీని ఆధునిక సంబంధాల నేపథ్యంలో చూపించిన విధానం ప్రేక్షకులను బాగా ఆకట్టుకుంటోంది. యూత్‌తో పాటు ఫ్యామిలీ ఆడియన్స్‌ను కూడా థియేటర్లకు రప్పించడంలో కపుల్ ఫ్రెండ్లీ విజయవంతమైంది. ముఖ్యంగా ఎమోషనల్ సీన్స్, నేచురల్ యాక్టింగ్, మ్యూజిక్..ఇవన్నీ సినిమాకు బలంగా నిలవగా, ఈ మూవీకి ఇండస్ట్రీలోకి పలువురు ప్రముఖులు సైతం ప్రశంసలు కురింపించడం విశేషం. పాన్ ఇండియా స్టార్ ప్రభాస్, స్టార్ బాయ్ సిద్దు జొన్నలగడ్డ లాంటి సెలబ్రిటీలు కపుల్ ఫ్రెండ్ టీమ్‌ను అభినందించడం ఈ మూవీకి మరింత బజ్‌ను తీసుకొచ్చింది. ఈ చిత్రాన్ని ప్రముఖ నిర్మాణ సంస్థ యూవీ క్రియేషన్స్ సమర్పణలో యూవీ కాన్సెప్ట్స్ తెలుగు, తమిళ భాషల్లో నిర్మించగా, అజయ్ కుమార్ రాజు కో ప్రొడ్యూసర్‌గా వ్యవహరించారు. ప్రమోషన్స్ విషయంలో ధీరజ్ దూకుడు అశ్విన్ చంద్రశేఖర్ దర్శకత్వం వహించిన ఈ సినిమాను తెలుగు రాష్ట్రాల్లో ప్రముఖ నిర్మాత, డిస్ట్రిబ్యూటర్ ధీరజ్ మొగిలినేని రిలీజ్ చేశారు. కంటెంట్‌పై నమ్మకముంచి సరైన సినిమాలను సెలెక్ట్ చేసుకుని రిలీజ్ చేయడం ఆయన స్పెషాలిటీ. ఏపీ, తెలంగాణ రాష్ట్రాల్లో కపుల్ ఫ్రెండ్లీ సినిమాను విస్తృత స్థాయిలో రిలీజ్ చేసి మంచి ఓపెనింగ్స్ సాధించడంలో కీలక పాత్ర పోషించారు. ప్రమోషన్స్ విషయంలో కూడా ఆయన దూకుడు స్పష్టంగా కనిపించింది. చిత్ర యూనిట్‌తో కలిసి నిర్వహించిన ప్రమోషనల్ టూర్‌కు ఆడియన్స్‌లో మంచి రెస్పాన్స్ వస్తోంది. బాక్సాఫీస్ వద్ద మంచి టాక్ తెచ్చుకోవడం, సోషల్ మీడియాలో సినిమా గురించి పాజిటివ్‌గా మాట్లాడుకోవడం, ప్రభాస్ లాంటి సెలబ్రిటీల ప్రశంసలు.. ఇవన్నీ కపుల్ ఫ్రెండ్లీ సినిమాను కమర్షియల్‌గా లాభాల దిశకు తీసుకెళ్తున్నాయి. చూస్తుంటే రానున్న రోజుల్లో కపుల్ ఫ్రెండ్లీ మరింత మెరుగైన కలెక్షన్లు సాధించినా ఆశ్చర్యపోనక్కర్లేదు.

# ట్రైలర్‌తోనే వణుకు పుట్టిస్తున్న కేరళ స్టోరీ2




2023లో సంచలనం సృష్టించిన ది కేరళ స్టోరీ సినిమా సక్సెస్ తర్వాత విపుల్ అమృత్‌లాల్ షా ఇప్పుడు ఆ సీక్వెల్‌తో ప్రేక్షకుల ముందుకు వస్తున్నారు. ఈ సినిమాకు ది కేరళ స్టోరీ2 అనే టైటిల్‌ను ఫిక్స్ చేయగా, తాజాగా సినిమాకు సంబంధించిన ట్రైలర్‌ను మేకర్స్ విడుదల చేయగా, అది చర్చనీయాంశంగా మారింది. వచ్చే 25 ఏళ్లలో భారత్ సరియా చట్టాల ఆధారంగా నడిచే ఇస్లామిక్ ప్రాంతంగా మారే ప్రమాదం ఉందనే హెచ్చరికతో ట్రైలర్‌ను మొదలుపెట్టగా, అనంతరం కథ రాజస్థాన్‌కు మలుపు తిరుగుతుంది. అక్కడ 16 ఏళ్ల బాలికను మతమార్పిడికి బలవంతం చేశారనే ఆరోపణలతో ఆమె కుటుంబం పోలీస్ స్టేషన్‌లో పోక్సో కేసు నమోదు చేయడానికి వచ్చిన సీన్స్‌ను చూపించారు. తర్వాత కథ మధ్య ప్రదేశ్‌కు మారుతుంది. ఒక హిందూ యువతిని ప్రేమ పేరుతో మోసం చేసి వివాహం చేసుకున్న తర్వాత మత మార్పిడికి ఒత్తిడి తీసుకు రావడాన్ని చూపించారు. మూడో కథ కేరళలో నడుస్తుంది. లివ్-ఇన్ రిలేషన్‌షిప్ పేరుతో ఒక యువతిని మతం మార్చుకునేలా ఒత్తిడి చేయడం, ఆమె నిరాకరించడంతో బలవంతంగా నిర్బంధించడంలాంటి సీన్స్‌ను ట్రైలర్‌లో చూపించారు.

మత మార్పిడి అనంతరం ఈ ముగ్గురు యువ తులు ఎదుర్కొనే హింస, వారి కుటుంబాలు పడే వేదన కూడా ట్రైలర్‌లో స్పష్టంగా చూపించారు. మేకర్స్ ఈ ట్రైలర్‌ను సోషల్ మీడియాలో షేర్ చేస్తూ, ఈసారి మౌనం కాదు, పోరాటం, మా కూతుళ్లను టార్గెట్‌గా చేసుకున్నారు. వారి ఫ్యూచర్‌ను దోచుకున్నారు. ఇక మేం మౌనంగా ఉండేది లేదంటూ పేర్కొన్నారు. కాగా ది కేరళ స్టోరీ2 సినిమా ఫిబ్రవరి 27న ప్రేక్షకుల ముందుకు రానుంది. కామాఖ్య నారాయణ సింగ్ దర్శకత్వం వహించిన ఈ సినిమాలో ఉల్కా గుప్తా, అదితి భాటియా, ఐశ్వర్య ఓజా ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. ఈ సినిమాను సన్‌సైన్ పిక్చర్స్ బ్యానర్ పై విపుల్ అమృత్‌లాల్ షా నిర్మించగా, అశిన్ ఎ. షా కో ప్రొడ్యూసర్‌గా వ్యవహరిస్తున్నారు. ట్రైలర్‌తోనే ది కేరళ స్టోరీ2పై ఆడియన్స్‌లో మంచి ఆసక్తి నెలకొనగా, ఈ ట్రైలర్‌కు నెటిజన్ల నుంచి రకరకాల అభిప్రాయాలు వెలువడుతున్నాయి.

# స్టార్ బాయ్ సిద్ధూ జాగ్రత్త పడుతున్నాడా?



టాలీవుడ్ యంగ్ హీరోస్ ఈ మధ్య కొత్త దారి వెతుక్కుంటున్నారు. దీపం ఉండగానే ఇల్లు చక్కబెట్టుకున్నట్టు టైమ్ ఉండగానే ప్రత్యామ్నాయ మార్గాలని ఎంచుకుంటున్నారు. అందాల రాక్షసి మూవీతో హీరోగా మంచి పేరు తెచ్చుకున్న నవీన్ చంద్ర తెలుగు, తమిళ భాషల్లో సినిమాలు చేస్తూ అప్పుడప్పుడు స్టార్ హీరోల సినిమాల్లో క్యారెక్టర్ ఆర్టిస్ట్‌గా మెరుస్తూ వస్తున్నాడు. అంతే కాకుండా ఓటీ ప్లాట్ ఫామ్ లలోనూ సిరీస్‌లు, క్రైమ్ థ్రిల్లర్‌లు చేస్తూ లైమ్ లైట్‌లో ఉంటున్నాడు. ఇప్పుడు ఇదే పంథాని మిగతా యంగ్ హీరోలు కూడా ఫాలో అవుతున్నారు. సూపర్ సుబ్బుతో సందీప్ కిషన్ ఓటీటీ బాటపడుతుండగా, ఆనంద్ దేవరకొండ -తక్షకుడు- మూవీతో డైరెక్ట్ ఓటీటీ మూవీ చేస్తున్న విషయం తెలిసిందే. ఇప్పుడు వీరి తరహాలోనే స్టార్ బాయ్ సిద్ధూ జొన్నలగడ్డ కూడా జాగ్రత్త పడుతుననట్టుగా వార్తలు వినిపిస్తున్నాయి. -డీజే టిల్లు- మూవీతో బ్లాక్ బస్టర్ హిట్‌ని సొంతం చేసుకున్న సిద్ధూ జొన్నలగడ్డ ఆ తరువాత టిల్లూ స్క్వేర్‌తో మరో హిట్‌ని తన ఖాతాలో వేసుకున్నాడు. అయితే డీజే టిల్లు స్థాయిలో మాత్రం ఆడియన్స్‌ని సంతృప్తి పరచలేకపోయాడు. ఆ తరువాత చేసిన స్పై కామెడీ జాక్, రొమాంటిక్ డ్రామా తెలుసు కదా బాక్సాఫీస్ వద్ద ఆశించిన ఫలితాన్ని అందించలేకపోయాయి. ప్రస్తుతం మరో క్రేజీ మూవీ చేస్తున్నా మళ్లీ టిల్లూ ఫ్రాంఛైజీనే నమ్ముకున్నాడు. టిల్లూ క్యూబ్ అనే టైటిల్‌తో మరో సినిమాకు శ్రీకారం చుట్టాలనుకుంటున్నాడు. దీనికి ముందు ఓ వెబ్ సిరీస్‌ని పూర్తి చేయాలని ప్లాన్ చేసుకుంటున్నాడు. ప్రముఖ ఓటీటీ ప్లాట్ ఫామ్ నెట్ ఫ్లిక్స్ కోసం సరికొత్త కథతో ఓ వెబ్ సిరీస్ రూపొందబోతోంది. దీనికి యంగ్ టాలెంటెడ్ డైరెక్టర్ వెంకీ అట్లూరి దర్శకత్వం వహించనున్నాడు. ఇప్పటికే దీనికి సంబంధించిన చర్చలు పూర్తయ్యాయి. త్వరలోనే అధికారికంగా ఈ ప్రాజెక్ట్‌ని నెట్ ఫ్లిక్స్ వర్గాలు ప్రకటించనున్నాయి. ఇది సిద్ధూ నటించే తొలి వెబ్ సిరీస్ కావడం గమనార్హం. దీంతో ఓటీటీలోకి ఎంట్రీ ఇస్తున్న స్టార్ బాయ్ అక్కడ సక్సెస్ అయితే మరిన్ని సిరీస్‌లు చేయాలనే ఆలోచనలో ఉన్నాడట. ఇక్కడ జీరో అయితే అక్కడ హీరో కావచ్చని ఇప్పటి వరకు నవీన్ చంద్ర లాంటి హీరోలు నిరూపించడంతో సిద్ధూ జొన్నలగడ్డ ఆ వైపుగా అడుగులు వేస్తున్నాడట.

ప్రస్తుతం సిద్ధూ జొన్నలగడ్డ బదాస్ మూవీ చేస్తున్నాడు. షూటింగ్ దశలో ఉన్న ఈ మూవీకి రవికాంత్ పేరుపు దర్శకుడు. ఇక డైరెక్టర్ వెంకీ అట్లూరి కూడా కోలీవుడ్ స్టార్ సూర్య హీరోగా ఓ బారీ మూవీని రూపొందిస్తున్నాడు. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై సూర్యదేవర నాగవంశీ నిర్మిస్తున్న ఈ మూవీకి విశ్వనాథం అండ్ సన్స్ అనే టైటిల్‌ని పరిశీలిస్తున్నారు. మమితా బైజు హీరోయిన్‌గా నటిస్తు ఈ మూవీలోని కీలక పాత్రల్లో రాధికా శరత్ కుమార్, రవీనా టాండన్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ మూవీ సమ్మర్‌కు రిలీజ్ కానుంది.

# పూజితమ్మకు నోటీసులు ఇవ్వడం ప్రశ్నించే గళాన్ని నిలువరించడమే : సునంద






**నెల్లూరు, (రాజధాని వార్తలు):** జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించి మాట్లాడిన వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా అధ్యక్షురాలు లక్ష్మి సునంద మీడియా సమావేశంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం నాయకురాళ్లు జ్యోతి, సౌజన్య, రమాదేవి, వాసంతి, శారద, రిజ్వానా, రోజా రాణి, ముంతాజ్, తదితరులు పాల్గొన్నారు. కూటమి ప్రభుత్వం అన్యాయం జరిగిన చిన్నారికి అండగా నిలవాల్సింది పోయి, ఆ ఘటనను ప్రశ్నించినందుకు వైఎస్సార్‌కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మహిళా వర్కింగ్ ప్రెసిడెంట్ కాకాణి పూజితకు పోలీస్‌లు నోటీసులు జారీ చేయడం, వివరణ ఇవ్వాలి అనడం దిగజారుడుతనానికి నిదర్శనం. సమాజంలో జరుగుతున్న అన్యాయాలను ప్రశ్నించే వారిపై ప్రభుత్వం సంకెళ్లు వేయడం దుర్మార్గం. "ట్వీట్ చేస్తే కేసా? ప్రెస్ మీట్ పెడితే అక్రమ అరెస్టులా? ఇది ప్రజాస్వామ్యమా లేక నియంతృత్వమా?". బెల్టు షాపుల నిర్మూలన, గంజాయి నియంత్రణ, దోషులపై చర్యల గురించి కాకాణి పూజిత ప్రశ్నించినందుకు అక్రమ కేసులో పోలీస్‌లు నోటీసులు ఇవ్వడం దారుణం. అధికార పార్టీ నేతలు బాధితుల వద్దకు వెళ్తే లేని అభ్యంతరం, ప్రతిపక్షంలో ఉన్న ఒక మహిళ సోషల్ మీడియాలో ప్రశ్నిస్తే,ప్రెస్ మీట్‌లో బాధితుల సమస్యను సమాజానికి వివరించడం తప్పా?. ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తిచూపితే కేసులు పెట్టి భయపెడతారా? ఇది ఎక్కడి న్యాయం. ఒక బాలికకు ఇబ్బంది కలిగితే బాధ్యత గల వ్యక్తిగా స్పందించిన పూజితపై కేసు నమోదు చేయడం అప్రజాస్వామికం. కూటమి ప్రభుత్వం తన తీరు మార్చుకోకపోతే ప్రజలే బుద్ధి చెబుతారు. న్యాయం కోసం గళమెత్తిన మహిళా నాయకురాలిపై కక్షగట్టడం సిగ్గుచేటు. కేసులు పెట్టి మహిళలను ఆపలేరు." రాష్ట్రంలో ప్రతిరోజూ ఎక్కడో ఒకచోట మహిళలపై అత్యాచారాలు, హత్యలు జరుగుతున్నా ముఖ్యమంత్రి చంద్రబాబుకి, లోకేష్‌కి చీమ కుట్టినట్లయినా లేదు. పోలీసులు నేరస్తులను పట్టుకోవడం మానేసి, ప్రతిపక్ష నేతలను వేధించడమే పనిగా పెట్టుకున్నారు. కూటమి నాయకుల తప్పును ప్రశ్నిస్తే కేసులు పెడతారా? మీ బెదిరింపులకు భయపడే ప్రసక్తే లేదు. చిన్నారి కుటుంబానికి తక్షణమే న్యాయం చేయాలని, నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తున్నాం. ప్రశ్నించే పవన్ కళ్యాణ్,చంద్రబాబు నాయుడుకి ఏమన్నా ఇబ్బంది జరిగితే ముందుకు వస్తారు తప్పితే.. ఇతరుల సమస్యల మీద స్పందించరు, అసలు అవగాహనే లేదు. హోం మంత్రి .. డైలాగులు చాలు, ఆడబిడ్డలకు రక్షణ ఎక్కడుందో చెప్పండి. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి మహిళా భద్రత గాలిలో దీపమైంది. నేరాలు అదుపు చేయలేని హోం మంత్రి అనిత, అసెంబ్లీలో కేవలం సినిమా డైలాగులు, వ్యక్తిగత విమర్శలకే పరిమితమయ్యారు. కూటమి ప్రభుత్వం వచ్చిన 20 నెలల కాలంలోనే దాదాపు 188 అత్యాచార సంఘటనలు జరిగాయి. రాష్ట్రంలో అసలు శాంతిభద్రతలు ఉన్నాయా? ఇంటెలిజెన్స్ నిద్రపోతోందా?. గంజాయి విచ్చలవిడి వాడకం వల్ల చిన్నారులపై కూడా దాడులు జరుగుతున్నా, ప్రభుత్వం మరియు ఇంటెలిజెన్స్ విభాగం ఎందుకు కఠిన చర్యలు తీసుకోవడం లేదు. మహిళల భద్రతపై స్పష్టమైన చర్యలు తీసుకోకపోతే రాష్ట్ర వ్యాప్తంగా నిరసనలు ఉధృతం చేస్తాం. రాష్ట్రంలో ఏ మహిళకు ఇబ్బంది కలిగినా వై.ఎస్.ఆర్.సి.పి మహిళా విభాగం అండగా ఉంటుంది.

# విన్నపాలు.... వినవలె...జిల్లా కలెక్టరేట్‌కు అర్జీదారుల బారులు

## - క్షేత్రస్థాయిలో పరిష్కారం కాని అర్జీలు ..జిల్లా కేంద్రానికి పరుగులు





**నెల్లూరు, (రాజధాని వార్తలు):** నెల్లూరు కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. కలెక్టర్ హిమాన్షు శుక్లా, జాయింట్ కలెక్టర్ మొగిలి వెంకటేశ్వర్లు, జిల్లా రెవెన్యూ అధికారి విజయ్ కుమార్, డిప్యూటీ కలెక్టర్ మురళి, డిపిఓ వసుమతి, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏ డి కృష్ణ కుమార్, ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఫిర్యాదుదారుల విజ్ఞప్తులను సంబంధిత అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేసి అర్జీదారుడు సంతృప్తి చెందేలా నిర్ణీత గడువులోపు అర్జీలను పరిష్కరించాలన్నారు. ప్రధానంగా భూసమస్యలు, ఇతర రెవెన్యూ అంశాలకు మరియు పింఛన్లకు సంబంధించి అర్జీలు ఎక్కువగా వస్తున్నాయని వాటిని పరిష్కరించే దిశగా అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు. పరిష్కరించలేని సమస్యను ఎందుకు పరిష్కరించలేకపోతున్నారో అర్జీదారులకు సవివరంగా వివరించాలన్నారు. ప్రజా సమస్య పరిష్కార వేదికలో వచ్చిన అర్జీలను బియాండ్ యస్.యల్.ఏ పోకుండా చూడాలని అధికారులకు సూచించారు. జిల్లాలోని అన్ని శాఖలలో అర్హత కలిగిన వారందరికీ రానున్న నెల లోపల పదోన్నతులు కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా అధికారులను ఆదేశించారు. అవసరమైన శాఖలలో పానల్ జాబితాలను తయారు చేసి పదోన్నతులు కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. కొన్ని శాఖలలో ఎప్పటినుంచో సర్వీస్‌లో ఉంటూ పదోన్నతులు పొందని వారు ఇంకా ఉన్నారని క్రిమినల్ కేసులు లేని శాఖపరమైన కేసులు లేని వారందరికీ అవకాశం కల్పించాలన్నారు. ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం సజావుగా సాగేందుకు అన్ని ఏర్పాట్లును జిల్లా అధికారులు చేపట్టారు. వీటిలో సహాయకులతో కూడిన అర్జీ స్వీకరణ కౌంటర్లు, రిసెప్షన్ సదుపాయం, జిల్లా మరియు మండల స్థాయి అధికారుల హాజరు, వికలాంగులకు ప్రత్యేక సదుపాయాలు, తాగునీటి సౌకర్యం, అర్జీల పర్యవేక్షణ, ప్రత్యేక క్యూలైన్లు తదితర ఏర్పాట్లు చేయడంతపాటు షామ్యానలు వేసి నీడను కల్పించారు.

సోమవారం జరిగిన ప్రజాపిర్యాదుల పరిష్కార వేదికలో ఫిర్యాదుల స్వీకరణ త్వరితగతిన పరిష్కారానికి డివిజనుల వారీగా రెవెన్యూ క్లినిక్ ప్రత్యేక కౌంటర్లను తిక్కన ప్రాంగణంలో ఏర్పాటు చేసి అర్జీల సత్వర పరిష్కారానికి శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# "పార్టీ కోసం పని చేద్దాం - కాకాణి"









**నెల్లూరు, (రాజధాని వార్తలు):** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో, సర్వేపల్లి నియోజకవర్గం, పొదలకూరు మేజర్ గ్రామ పంచాయతీలోని ప్రధాన నాయకులతో సమావేశమై కమిటీల నియామకంపై చర్చించిన మాజీ మంత్రి వర్యులు ఉమ్మడి నెల్లూరు జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కాకాణి గోవర్ధన్ రెడ్డి. పార్టీని బలంగా తీర్చిదిద్దేందుకు అందరం కలిసి ఐకమత్యంగా పనిచేద్దాం. పార్టీ కష్టకాలంలో జెండాని భుజాన వేసుకుని మోసే వాళ్లను గుర్తుంచుకొని, భవిష్యత్తులో సముచిత స్థానం కల్పిస్తాం. మా నాయకుడు జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు పార్టీ విస్తృత స్థాయి కమిటీల రూపకల్పనకు నాంది పలికాం. పార్టీ అధికారంలో లేకున్నా ఉత్సాహంగా, ఉల్లాసంగా, కమిటీల నియామకంలో నాయకులు, కార్యకర్తలు కలిసి పని చేయడం అత్యంత సంతోషం కలిగించే విషయం. పార్టీ కోసం అంకితభావంతో పనిచేసేవారికి పార్టీపరంగా ఎల్లవేళలా అండగా నిలుస్తాం. నాయకుల మధ్య ఎటువంటి అభిప్రాయ బేదాలకు తావు లేకుండా, పార్టీని మరింత బలోపేతం చేసేందుకు కార్యకర్తలతో కలిసి పని చేయాలి. జగనన్న 2.0లో కార్యకర్తలకు ప్రత్యేక స్థానం కల్పిస్తామని ఇప్పటికే మన నాయకుడు జగన్మోహన్ రెడ్డి ప్రకటించారు. కూటమి ప్రభుత్వం దుర్మార్గపు పోకడలతో ప్రజలను మోసం చేస్తుంది. కూటమి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టడంతో పాటు, ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలి. కూటమి ప్రభుత్వం 19 నెలల పాలనలో తీవ్ర ప్రజా వ్యతిరేకతను పోగేసుకుంది. సోమశిల జలాశయంలో సమృద్ధిగా నీళ్ళున్నా, రైతులకు సాగునీరు అందించలేని అసమర్ధ ప్రభుత్వంగా కూటమి ప్రభుత్వం ముద్ర పడింది. సోమిరెడ్డిలాంటి నాయకులు ఇరిగేషన్ పనులు చేయకుండానే దొంగ బిల్లులు "భోం చేయడం" చూస్తుంటే, రైతులను అడ్డుపెట్టి ప్రజాధనాన్ని ఎలా దోచుకుంటున్నారో అర్ధమవుతుంది. సర్వేపల్లిలో నిద్ర లేచినప్పటి నుండి దోపిడీకి పాల్పడడం తప్ప, ప్రజల గురించి పట్టించుకునే నాధుడే కరువయ్యాడు. ప్రతిపక్షంలో ఉన్నా ప్రజల పక్షాన నిలిచి ప్రజల సమస్యలు పరిష్కరించేందుకు పోరాడుదాం. జగనన్నను తిరిగి ముఖ్యమంత్రిని చేసుకునేందుకు ప్రతి నాయకుడు, కార్యకర్త, నడుం బిగించాల్సిన సమయం ఆసన్నమైంది.

# కాకినాడలో సీపీఐ రాష్ట్ర సమావేశాలు ప్రారంభం

## - చట్టసభలు, స్థానిక సంస్థల్లో బీసీలకు 42% రిజర్వేషన్ల కోసం సీపీఐ పోరాట పిలుపు







**కాకినాడ, (రాజధాని వార్తలు):** బీసీ కులాలు ఐక్యంగా సామాజిక, రాజకీయ సమానత్వ సాధనకు సమరశీల పోరాటాల కోసం సిద్ధపడాలని భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) రాష్ట్ర కార్యదర్శి జి. ఈశ్వరయ్య పిలుపునిచ్చారు. కాకినాడలోని సూర్య కళామందిరంలో సీపీఐ రాష్ట్ర సమితి సమావేశాలు సోమవారం ప్రారంభమయ్యాయి. రాత్రి వరకు జరిగిన రాష్ట్ర కార్యవర్గ సమావేశానికి పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తాటిపాక మధు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఈశ్వరయ్య, గత స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు కేటాయించిన స్థానాలు తగ్గడం వలన వేలాది పదవులు బీసీ వర్గాలకు దక్కలేదని పేర్కొన్నారు. తెలంగాణలో ప్రభుత్వం జనాభా లెక్కల సందర్భంగా కులగణన నిర్వహించి, దాని ఆధారంగా ఎస్సీ, ఎస్టీ, బీసీలకు స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు అమలు చేస్తూ రెండు బిల్లులు ఆమోదించిందని ఆయన గుర్తు చేశారు. ఇదే విధంగా ఆంధ్రప్రదేశ్‌లోనూ జనగణనలో కులగణన జరిపి, బీసీ జనాభా ప్రాతిపదికన స్థానిక సంస్థలు, చట్టసభలలో రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాజ్యాంగం మనకు ఇచ్చిన సామాజిక–ఆర్థిక–రాజకీయ న్యాయం, సమానత్వం లక్ష్యాలు 76 ఏళ్ల తరువాత కూడా చేరని దూరంలోనే ఉన్నాయి. ఎవరు ఎంత వెనుకబడి ఉన్నారు? ఎవరికి ఎంత అన్యాయం జరుగుతోంది? అని చెప్పేందుకు అవసరమైన డేటానే ప్రభుత్వాల వద్ద లేదని ఈశ్వరయ్య విమర్శించారు. కులగణన జరగకపోవ డం వలన బీసీ వర్గాలు విద్య, ఉద్యోగాలు, రాజకీయ శక్తి, ఆర్థిక వనరుల్లో తమ హక్కులను కోల్పోతున్నాయని, కులాల వారీగా సంపద పంపిణీ, సామా జిక–ఆర్థిక స్థితిగతులను అంచనా వేసే విధంగా సమగ్ర కులగణన జరగాలని ఆయన డిమాండ్ చేశారు. దేశ జనాభాలో బీసీలు 50 శాతానికి పైగా ఉన్నప్పటికీ ఖచ్చితమైన లెక్కలు లేకపోవడం వలన రిజర్వేషన్ పంపిణీ సరైన రీతిలో జరగడం లేదని సీపీఐ జాతీయ కార్యదర్శి డా.కే.నారాయణ పేర్కొన్నారు. కులగణన ఆధారంగా చట్టసభల్లో బీసీలకు 42% రిజర్వేషన్ కల్పించడం తమ ముఖ్య డిమాండ్ అని తెలిపారు. రాష్ట్ర భవిష్యత్ పోరాట కార్యా చరణను ఈ రాష్ట్ర సమితి సమావేశాల్లో నిర్ణయిస్తామని సీపీఐ జాతీయ కమిటీ సభ్యుడు కే.రామకృష్ణ పేర్కొన్నారు. అన్ని రాజకీయ పార్టీల బీసీ నాయకులు కులగణన అంశంపై పార్టీ స్థాయి తీర్మానాలు చేయించేందుకు ఒత్తిడి తీసుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సీపీఐ జాతీయ నాయకులు రావుల వెంకయ్య, అక్కినేని వనజ, ముప్పాళ్ల నాగేశ్వరరావు, జేవీ సత్యనారాయణ మూర్తి, పి.హరినాథ్ రెడ్డి పాల్గొన్నారు.

# నాగబాబుకు జాతీయ స్థాయిలో 5 పతకాలు

**సామర్లకోట, (రాజధాని వార్తలు):** 45వ జాతీయ మాస్టర్ అరహే నేషనల్ మాస్టర్స్ అథ్లెటిక్స్ ఓపెన్ ఛాంపియన్షిప్ 2026 పోటీలు ఫిబ్రవరి 13 నుండి 15 వరకు మధ్యప్రదేశ్ రాష్ట్రం జబల్పూర్ జిల్లా గోఖలపూర్ గవర్నమెంట్ ఇంజనీరింగ్ కాలేజీ గ్రౌండ్ స్టేడియంలో ఘనంగా జరగగా తనకు వివిధ విభాగాల్లో 5 పాతకాలు లభించినట్టు నాగబాబు తెలిపారు. సోమవారం ఆయన అందించిన వివరాల ప్రకారం ఈ జాతీయ స్థాయి పోటీల్లో దేశవ్యాప్తంగా 22 రాష్ట్రాల నుండి సుమారు 3400 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ పోటీలలో ఆంధ్రప్రదేశ్, కాకినాడ జిల్లా సామర్లకోటకు చెందిన యాతం నాగబాబు విశేష ప్రతిభ కనబరిచి మొత్తం 5 విభాగాలలో పాల్గొని 5 పతకాలు సాధించారు. 800 మీటర్ల పరుగు పందెంలో ఒకటవ స్థానం సాధించి బంగారు పతకం పొందారు. 1500 మీటర్ల పరుగు పందెంలో కూడా ఒకటవ స్థానం పొంది బంగారు పతకం సాధించారు. 400 మీటర్ల పరుగు పందెంలో వెండి పతకం (2వ స్థానం), 4×400 మీటర్ల రిలే పరుగు పందెంలో వెండి పతకం (2వ స్థానం), 4×100 మీటర్ల రిలే పరుగు పందెంలో కాంస్య పతకం (3వ స్థానం) పొందారు. మొత్తంగా 2 బంగారు, 2 వెండి, 1 కాంస్య పతకాలతో రాష్ట్రానికి కీర్తి తెచ్చారు. యాతం నాగబాబు ప్రస్తుతం భీమవరం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో జిల్లా మలేరియా విభాగంలో ఉప మలేరియా అధికారిగా (అసిస్టెంట్) విధులు నిర్వహిస్తున్నారు. ఉద్యోగ బాధ్యతలతో పాటు క్రీడల్లోనూ అగ్రగామిగా నిలిచి యువతకు ఆదర్శంగా నిలిచారు. ఇదిలా ఉండగా, 2026 మార్చిలో థాయిలాండ్‌లో నిర్వహించనున్న ప్రపంచ మాస్టర్స్ అథ్లెటిక్స్ పోటీలకు కూడా ఆయన ఎంపిక కావడం విశేషం. ఈ సందర్భంగా క్రీడా భిమానులు, సహచరులు ఆయనకు అభినందనలు తెలియజేశారు.



rajadhanivartalu.com

బుధవారం, 18 - 2 - 2026

# వైభవోపేతం భీమేశ్వరుని రథోత్సవం

## - ప్రజల్లోకి తరలి వచ్చిన దైవం - ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు







**సామర్లకోట, (రాజధాని వార్తలు):** భీమేశ్వరుని రదోత్సవం అతి వైభవోపేతంగా జరిగింది. సంవత్సరం పొడుగునా దేవాలయంలో కొలువై ఉన్న పరమేశ్వరుడు సోమవారం ప్రజలను ఆశీర్వదించేందుకు స్వయంగా ప్రజల్లోకి తరలి వచ్చారు. దానితో ప్రజలు తండోపతండాలుగా తరలి వచ్చి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేపట్టారు. పంచారామ క్షేత్రం అయిన సామర్లకోట శ్రీ కుమార రామ భీమేశ్వర స్వామి మహాశివరాత్రి రథోత్సవం సోమవారం సాయంత్రం అత్యంత వైభవంగా జరిగింది. మహాశివరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఈ రథోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. తొలుత ఆలయంలో భీమేశ్వర స్వామి బాలా త్రిపుర సుందరి అమ్మవారులను ప్రత్యేక పూజలు జరిపి గాంధీ బొమ్మ సెంటర్లోని తరలించారు. అనంతరం భీమేశ్వర స్వామి, బాలా త్రిపుర సుందరి అమ్మవార్లు ప్రత్యేకంగా అలంకరించబడిన రథంపై ఆసీనులను చెయ్యగా రదోత్సవాన్ని డిసిసిబి చైర్మన్ తుమ్మల రామస్వామి (బాబు), తెదేపా జిల్లా ఉపాధ్యక్షులు నిమ్మకాయల రంగనాగ్, ఉమ్మడి జిల్లాల తెదేపా అధ్యక్షులు బొడ్డు వెంకట రమణ చౌదరి, తెదేపా నాయకులు గుణ్ణం చంద్రమౌళిలు కొబ్బరికాయలు కొట్టి ప్రారంభించారు. అనంతరం పురవీధుల్లో ప్రజల మధ్యకు భీమేశ్వర స్వామి, బాలా త్రిపుర సుందరి అమ్మవారు తరలిరాగా ప్రజల అత్యంత భక్తిశ్రద్ధలతో స్వామివారిని, అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేపట్టారు. బళ్ల మార్కెట్ సెంటర్, గొల్లగూడెం రోడ్డు, నీలమ్మ చెరువు, గోలి వారి వీధి మీదుగా స్టేషన్ సెంటర్కు అర్ధరాత్రికి చేరుకుంది. ప్రజలు రథాన్ని లాగుతూ స్వామివారిని దర్శించుకుంటూ తరించారు. ఆలయ కార్య నిర్వహణ అధికారి బళ్ల నీలకంఠం, ధర్మకర్తల మండలి చైర్మన్ కంటే జగదీశ్ మోహన్, ధర్మకర్తలు, దేవాదాయ శాఖ ఉన్నత అధికారులు, జిల్లా ఎస్పీ బిందూ మాధవ్, పెద్దాపురం డిఎస్పీ డి శ్రీహరి రాజుల పర్యవేక్షణలో రథోత్సవానికి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేపట్టారు.

**ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు :**

రథోత్సవ కమిటీ ఆధ్వర్యంలో 16 రకాల సాంస్కృతిక కార్యక్రమాలను రథోత్సవంలో ఏర్పాటు చేయగా అవి ప్రజలను ఎంతగానో ఆకట్టుకున్నాయి. గారడి, మహేశ్వరి మ్యూజికల్ బ్యాండ్, పులి వేషాలు, కాళికాదేవి వేషం, తాంబూల మేళం, నాగ అఘోరి నృత్యం, కేరళ రెక్కల డాన్స్, డాల్స్, హను మాన్, చైనా కోబ్రా, లక్క గుర్రాలు, దాండియా వంటి ప్రదర్శనలు భక్తులని అంతగానో ఆకట్టుకున్నాయి.

**పట్టణంలో ట్రాఫిక్ మళ్లింపు :**

రథోత్సవం కారణంగా సామర్లకోట పట్టణంలోని పిఠాపురం మెయిన్ రోడ్‌లో వాహనాల రాకపోకలను పోలీసులు నిలిపి వేసి ట్రాఫిక్ దారి మళ్ళించారు. బ్రౌన్ పేట సెంటర్ నుండి జూనియర్ కళాశాల, ప్రసన్నాంజనేయ స్వామి ఆలయం మీదుగా పెద్దాపురం రోడ్డు నుండి స్టేషన్ సెంటర్‌కు, కాకినాడ, ద్వారపూడి, రాజమండ్రి నుంచి వచ్చే వాహనాలను స్టేషన్ సెంటర్, పెద్దాపురం రోడ్డు, మఠం సెంటర్, మెహర్ కాంప్లెక్స్, ప్రసన్నాంజనేయ స్వామి ఆలయం, ప్రత్తిపాడు సెంటర్ మీదుగా ప్రత్తిపాడు, పిఠాపురం ప్రాంతాలకు మళ్ళించారు. అలాగే రథో త్సవం సందర్భంగా పెద్దాపురం డిఎస్పి డి శ్రీహరిరాజు ఆధ్వర్యంలో ఎలాంటి అల్లర్లు చోటు చేసుకోకుండా ప్రత్యేక భారీ బందోబస్తును నిర్వహించారు.

రథోత్సవానికి ఆటంకంగా ఉండకుండా చూసే కార్యక్రమంలో భాగంగా పిఠాపురం రోడ్డులో గాంధీ బొమ్మ సెంటర్ నుండి బళ్ల మార్కెట్ సెంటర్ వరకు, గొల్లగూడెం రోడ్డు, గోలివారి వీధుల్లో గృహా లకు, దుకాణాలకు ఉన్న విద్యుత్ లైన్లను తొలగించడంతో ఆయా ప్రాంతాల ప్రజలు విద్యుత్ అంతరా యానికి ఇబ్బంది పడ్డారు. కాగా రాత్రి 12 గంటల తర్వాత స్టేషన్ సెంటర్కు చేరుకున్న రథోత్సవంలో భారీ బాణాసంచా పోటీలను నిర్వహించారు.

విజేతలకు ప్రత్యేక బహుమతులను అందజేశారు. ఈ రథోత్సవంలో ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ కంటే జగదీష్ మోహన్, కూటమి నాయకులు అడబాల కుమారస్వామి, బడుగు శ్రీకాంత్, తెదేపా రాష్ట్ర నాయకులు రాజా సూరిబాబు రాజు, వల్లూరి దొరబాబు, అందుగుల జార్జి చక్రవర్తి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్లు గోలి వెంకట అప్పారావు చౌదరి, యార్లగడ్డ రవిచంద్ర ప్రసాద్, జనసేన పట్టణ అధ్యక్షులు సరోజ వాసు, నియోజకవర్గ నాయకులు మంచెం సాయిబాబు, భీమేశ్వర యూత్ కమిటీ నాయకులు, రథోత్సవ కమిటీ, దేవదాయ సిబ్బంది, పోలీసు సిబ్బంది పాల్గొని సేవలు అందించారు.

# ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు, పట్టాభి రామయ్య చౌదరి కుటుంబాలను పరామర్శించిన అనురాధ





**అమలాపురం, (రాజధాని వార్తలు):** ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు సోదరుడు తోట సత్యనారాయణ మృతి చెందగా సత్యనారాయణ చిత్రపటం వద్ద వైఎస్ఆర్సిపి రాష్ట్ర మహిళా విభాగం (జోన్) 2 వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ ఎంపీ చింతా అనురాధ సోమవారం నివాళులర్పించారు. త్రిమూర్తులు, సత్యనారాయణ కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అలాగే వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు, జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు వేగుళ్ల పట్టాభి రామయ్య చౌదరి సోదరుడు కుమారుడు వేగుళ్ళ వెంకట్రావు ఇటీవల మరణించగా పట్టాభి రామయ్య చౌదరి, వెంకట్రావు కుటుంబ సభ్యులను అనురాధ పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో కశిరెడ్డి అంజిబాబు, నక్క చంద్రశేఖర్, అంబికా శ్రీను, మున్సిపల్ చైర్మన్ పతివాడ నూక దుర్గారాణి, గారపాటి అశోక్ కుమార్, పిల్లా వీరబాబు, కురుపూడి రాంబాబు పాల్గొన్నారు.

# శ్రీకాళహస్తి దేవాలయంలో లాఠీచార్జి వార్తలు అసత్యం : జిల్లా ఎస్పీ

**తిరుపతి, (రాజధాని వార్తలు):** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవాలయంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా శివస్వామి భక్తులపై పోలీసులు లాఠీచార్జి నిర్వహించారంటూ సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతున్న వార్తలను తిరుపతి జిల్లా ఎస్పీ యల్.సుబ్బరాయుడు తీవ్రంగా ఖండించారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా గతంలో నంది వాహనం ఊరేగింపు సమయంలో ఎదు రైన అనుభవాలను దృష్టిలో ఉంచుకుని, స్వామివారి వాహనాలను మోయు వ్యక్తులను ముందుగానే గుర్తించి వారికి ప్రత్యేక డ్రెస్ కోడ్ విధించడం జరిగిందని తెలిపారు. ఈ విషయాన్ని పలుమార్లు మీడియా ద్వారా ప్రజలకు తెలియజేయడం కూడా జరిగిందని పేర్కొన్నారు. అయితే సోమవారం ఉదయం నంది వాహనం తీసుకు వస్తున్న సమయంలో కొంతమంది శివస్వామి మాలధారులు క్రమ శిక్షణా రాహిత్యంతో వాహనాన్ని బలవంతంగా మోయడానికి ప్రయత్నించగా, వాహనం ఒక వైపుకు వాలే పరిస్థితి ఏర్పడింది. దీంతో అక్కడ ఉన్న భక్తులకు ఇబ్బందులు కలిగే ప్రమాదం ఉన్నందున, పోలీసులు సమయస్ఫూర్తితో వ్యవహరించి పరిస్థితిని అదుపులోకి తీసుకుని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకున్నారని ఎస్పీ స్పష్టం చేశారు. జిల్లా పోలీస్ శాఖ ఈ బ్రహ్మోత్స వాలను ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకుని, ప్రతి భక్తుడు తక్కువ సమయంలో స్వామివారి దర్శనం చేసుకునేలా పటిష్టమైన బందోబస్తు మరియు భద్రతా చర్యలు చేపట్టినట్లు తెలిపారు. వాస్తవాలను ధృవీ కరించకుండా కొంత మంది వ్యక్తులు ఘటనను వక్రీకరించి సోషల్ మీడియాలో ప్రచారం చేయడం బాధాకరమని ఎస్పీ పేర్కొన్నారు. ప్రజలను తప్పుదోవ పట్టించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమం నెరవేరేలా 2026-27 సంవత్సర బడ్జెట్



**నాయుడుపేట, (రాజధాని వార్తలు):** రాష్ట్ర అభివృద్ధితో పాటు ప్రజా సంక్షేమం నెరవేరేలా 2026-27 సంవత్సర బడ్జెట్‌ను రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ప్రవేశపెట్టారని సుళ్ళూరుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ తెలియజేశారు. సోమవా రం నాయుడుపేట పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. ఉమ్మడి కూటమి ప్రభుత్వం రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తూ సంక్షేమ పథకాలను అమలు చేస్తూ డబుల్ ఇంజన్ సర్కార్‌లా ప్రగతి పథంలో దూసుకుపోతుందని తెలిపారు. గత ప్రభుత్వం హయాంలో 2019 నుండి 2024 వరకు 2.79 లక్షల కోట్లు మాత్రమే బడ్జెట్ ప్రవే శపెట్టారని తెలిపారు. ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర అభివృద్ధి ప్రజా సంక్షేమమే ధ్యేయంగా 3.32 లక్షల కోట్లు రాష్ట్ర బడ్జెట్ ప్రవేశపెట్టారని తెలిపారు. రేయ్ ఉద్యోగ యువతకు ఉపాధి కల్పన రాష్ట్ర అభివృద్ధిని దృష్టిలో పెట్టుకున్న సీఎం చంద్ర బాబు అనేక పరిశ్రమలను తీసుకువస్తున్నారని అన్నారు. అన్ని రంగాలను అభివృద్ధి కోసం 2026-27 బడ్జెట్‌ను ప్రవేశపెట్టారని తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో సంక్షేమం పేరుతో రాష్ట్రాన్ని అప్పుల మయం చేశారన్నారు. కూటమి ప్రభుత్వం సంపద సృష్టించి రాష్ట్ర అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్నారని తెలిపారు. రాజధాని అమరావతి, పోలవరం ప్రాజెక్టులను పూర్తి చేయడంతోపాటు సూపర్ సిక్స్ పథకాలను పూర్తిస్థాయిలో అమలు చేయడం కోసం బడ్జెట్‌ను రూపొందించారని అన్నారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ విద్యా వ్యవస్థలో అనేక సంస్కరణలు తీసుకొచ్చి పిల్లలకు యూనిఫామ్, బుక్స్, బ్యాగులు, ఒక క్లాస్ ఒక టీచర్ అని అప్‌గ్రేడ్ చేస్తూ, 3,4,5 తరగతులకు ఒకే టీచర్ ఉన్న పాఠశాలలను ఒక తరగతికి ఒకే టీచర్ అంటూ విద్యావ్యవస్థలో అనేక సంస్కరణలు తెచ్చి విద్యాభివృద్ధికి కృషి చేస్తున్నారని తెలిపారు. రెవెన్యూ, విద్యా, ఇన్ఫ్రాస్ట్రక్చర్, ఆరోగ్యం, పంచాయతీ రాజ్, రూరల్ డెవలప్మెంట్ తదితర శాఖల బలోపేతానికి బడ్జెట్‌ను కేటాయించడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం, నాయుడుపేట మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కామిరెడ్డి అశోక్ కుమార్ రెడ్డి, పసల గంగా ప్రసాద్, కురుగొండ పిఎసిఎస్ చైర్పర్సన్ దారా అంకయ్య, తెలుగుదేశం పార్టీ నాయకులు కట్టా వెంకటరమణారెడ్డి, పలువురు నాయకులు పాల్గొన్నారు.

# పని ఒత్తిడి భారాన్ని తగ్గించాలి




**గూడూరు, (రాజధాని వార్తలు):** రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ రెవెన్యూ అధికారుల పని భారాన్ని తగ్గించి గత ప్రభుత్వంలో జరిగిన రీ సర్వేలో పట్టాదారు పాసు పుస్తకాల్లో జరిగిన తప్పులను సవరించి రైతులకు అందించే విధంగా సమయం ఇవ్వాలని గూడూరు మండల విఆర్వోల ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలతో రాష్ట్ర సంఘం పిలుపుమేరకు తాసిల్దార్ కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వీఆర్వోల సంఘ నాయకులు మాట్లాడుతూ వీఆర్వోలపై పని ఒత్తిడితో ప్రమాదాలకు గురి కావడం కొంత మంది ఆత్మహత్యలకు,, పాలవడంతో ఉన్నత అధికారుల వైఖరిని నిరసిస్తూ రాష్ట్ర సంఘం పిలుపు మేరకు నిరసన కార్యక్రమం చేపట్టామన్నారు. అనంతరం చనిపోయిన వీఆర్వోలకు సంతాపం తెలియజేస్తూ, వారి కుటుంబాలకు సంఘీభావాన్ని ప్రకటించారు. రాష్ట్రస్థాయిలో, జిల్లా స్థాయిలో రెవిన్యూ, జి.ఎస్ డబ్ల్యూ ఎస్ అధికారులలో సమన్వయం లేకపోవడం వల్ల గ్రౌండ్ లెవెల్ పనిచేస్తున్న మా గ్రామ రెవెన్యూ అధికారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. డిపార్ట్మెంట్ జాబ్ చార్ట్ ప్రకారం ఏఏ విధులు నిర్వహించాలో కూడా స్పష్టత లేకుండా ఒకేసారి అన్ని విధులు చేయాలని ఒకపక్క రెవెన్యూ, మరోపక్క జిఎస్టబ్ల్యూఎస్ అధికారులు ఎవరికి వారు, వారు చెప్పిన పని చేయాలని ఒత్తిడి చేయడంతో చాలామంది వీఆర్వోలు తీవ్ర పని ఒత్తిడితో ఇబ్బందికి గురవుతున్నారన్నారు. విఆర్వోల సమస్యలపై ఇప్పటికే మా రాష్ట్ర సంఘం నాయకులు ఉన్నత అధికారుల దృష్టికి తీసుకుని వెళ్ళినా న్యాయం జరగలేదని రాష్ట్ర సంఘంలో తీసుకున్న నిర్ణయం మేరకు ఆందోళన కార్యక్రమంలో భాగంగా జనవరి 12వ తేదీ నుండి వర్క్ టూ రూల్ అమలు చేయాలని ఉన్నతాధికారులకు తెలియజేసి రాష్ట్ర వ్యాప్తంగా వర్క్ టూ రూల్ అమలు చేస్తూ ఉంటే కావాలని కొంతమంది అధికారులు షోకాజ్ నోటీసులు ఇవ్వడం బలవంతంగా రాత్రులు, పగలు టైంతో సంబంధం లేకుండా సెలవు రోజులు, పండుగ రోజుల్లో, కూడా పనిచేయాలని ఒత్తిడి చేయడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రతి నెల ఒకటో తేదీన ఆదివారం, సెలవు రోజు, వస్తే ముందు రోజే పెన్షన్లు పంపిణీ కార్యక్రమం పెట్టడం తర్వాత సెలవు రోజున సెలవు తీసుకునేలాగా ముఖ్య మంత్రి చెబుతూ ఉంటే రోజువారి విధులు సర్వేలు విషయంలో ఉన్నతాధికారులు మాత్రం టైంతో సంబంధం లేకుండా రాత్రులు పగలు, సెలవు రోజులు, పండుగ రోజుల్లో, కూడా విధులు చేయాలని ఒత్తిడి చేయడం చూస్తూ ఉంటే కావాలని ఉద్యోగులను కూటమి ప్రభుత్వానికి దూరం చేయడానికి కుట్ర జరుగుతుందన్నారు. గత ప్రభుత్వంలో జరిగిన రీ సర్వేలో, పాస్ పుస్తకాలలో జరిగిన తప్పులు విషయంలో సరి చేయకుండా మరల అవే పుస్తకాలు ఇవ్వడం వల్ల రైతులకు ఉపయోగం లేదని రాష్ట్ర గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం. జనవరి 10వ తేదీన ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారని అం దుకు స్పందించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తప్పులు తడకలుగా ఉన్న పాస్ పుస్తకాలు పంపిణీ నిలుపుదల చేసి తప్పులను సరి చేసిన తర్వాతే రైతులకు ఇబ్బంది లేకుండా కొత్త పాస్ పుస్తకాలు రైతులకు ఇవ్వాలని అధికారులను ఆదేశిస్తే ముఖ్యమంత్రి ఆశయాలను ధిక్కరిస్తూ వీఆర్వోలకు రైతుల నుండి సమాచారం తీసుకోవడానికి తప్పులు సరి చేయడానికి, కావలసిన సమయం ఇవ్వకుండా గత ప్రభుత్వంలో జరిగిన తప్పుల్ని సరిగ్గా సరి చేయకుండా రైతులకు తప్పులు తడకలుగా పాస్ పుస్తకాలు పంపిణీ చేస్తే రైతులు కూటమి ప్రభుత్వాన్ని కూడా విమర్శించడం జరుగుతుంధని అదేవిధంగా విఆర్ఓలను కూడా దోషులుగా చూడడం జరుగుతుందని పేర్కొన్నారు. క్షేత్ర స్థాయిలో ఉన్న వాస్తవ పరిస్థితులను తెలుసుకొని రీ సర్వే జరిగిన గ్రామాల్లో పాస్ పుస్తకాలు తప్పులు లేకుండా రైతులకు అందజేయాలంటే వీఆర్వోలకు, సర్వేర్లుకు కావలసిన సమయం ఇచ్చే విధంగా ముఖ్యమంత్రి చర్యలు తీసుకోవాలని కోరారు. పని ఒత్తిడి భారాన్ని తగ్గించుకుంటే ఆందోళనలను రాష్ట్ర సంఘం ఆదేశం మేరకు ఉధృతం చేస్తామని హెచ్చరిం చామని ఆదేశించారు. ఈ నిరసన నిరసన కార్యక్రమంలో విఆర్వోల మండల సంఘం అధ్యక్షులు వి.రాధాకృష్ణయ్య, జిల్లా, డివిజన్ నాయకులు విఆర్వోలు చంద్రశేఖర్, హనుమంతు, పుల్లయ్య, చెంచయ్య, హేమంబార్, రవిచంద్ర తదితరులు పాల్గొన్నారు.

# హైడ్రా ఢీకొట్టిన ప్రమాదంలో వ్యక్తి మృతి




**సామర్లకోట, (రాజధాని వార్తలు):** సామర్లకోట మండలం మాధవపట్టణం గ్రామంలో హైడ్రా ఢీకొట్టి కాళ్ళపై నుంచి ఎక్కిన ప్రమాదంలో వీకే రాయపురం గ్రామానికి చెందిన తుమ్మల కొండలరావు (55) తీవ్ర గాయాల పాలై చికిత్స పొందుతూ మృతి చెందారు. వి కె రాయపురం గ్రామానికి చెందిన కొండలరావు మాధవపట్నం మందులు కొనుగోలు చేసేందుకు వెళ్లి మందుల దుకాణంలో మందులు తీసుకుని వెనుదిరిగి వస్తుండగా హైడ్రా వాహనం అతనిని ఢీకొట్టి రెండు కాళ్లపైనుంచి ఎక్కడంతో అతడు తీవ్రంగా గాయపడ్డాడు. కాగా స్థానికుల సహకారంతో అతనిని కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ ఆయన మృతి చెందారు. ఈ ప్రమాదంపై కేసు నమోదు చేసి స్థానిక పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# RAJADHANI CLASSIFIEDS Ad. Call
9440662699, rajadhanivartalu.com

## EDUCATIONAL

- కల్లం ఇంజనీరింగ్ కాలేజీ, గుంటూరు, 0863-2119726
- యన్ ఆర్ ఐ అకాడమీ అఫ్ సైన్సెస్ అండ్ హాస్పిటల్, మంగళగిరి 08645-230101
- ఎయిమ్స్ హాస్పిటల్, మంగళగిరి 9493065718
- యస్ ఆర్ యమ్ యూనివర్సిటీ, ఏపీ నీరుకొండ, 0863-2429299
- విట్ యూనివర్సిటీ, ఏపీ, ఐనవోలు, 0863-2370444
- IVY Overseas, Vijayawada 73375 55680
- VIVA School, Nambur 0866 668 8999
- , అరవింద స్కూల్ వేర్ ఈచ్ చైల్డ్ ఈజ్ స్పెషల్, మంగళగిరి 08645-246878
- Eurekha Child, An AID India Initiative, Chennai 89398 20480
- Adarsha Educational Society Visakhapatnam, 0891-287 4605
- SPRITS Colleges, Kadapa, 9848664650
- Centuriaon University Rollavaka, AP 9840015963

## HOSPITALS

- అష్రఫ్ మెటర్నిటీఇ అండ్ టి మల్టీ స్పెషాలిటీ హాస్పటల్, విజయవాడ డా.యంఎ. రెహమాన్, 0866-2475087
- చింతలూరు ఆయుర్వేదం డాక్టర్ డి.విశ్వనాథ్, 9032990138
- హాసిని మల్టీ స్పెషాలిటీ హాస్పటల్ మందడం, డా. రహీమ్ బాషా 87902 27564
- శాస్త్రి బామ్ ఆయుర్, మంగళగిరి, 7999959999
- Manipal Hospitals, Vijayawada, 0866-2469700
- Sri Sivanath Ayurvedic Clinic Vijayawada, 09440 162256
- Rushad Opticals,Mangalagiri 99667 87654

## MATRIMONIAL

- కావ్యశ్రీ మ్యారేజ్ లింక్స్:1వ, 2వ,లేట్ మ్యారేజెస్, తోడు,సంబధాలు, డైవోర్సీస్, విడోస్, డోయర్స్,పెన్షనర్లకు,అన్ని కులాల వారికీ పోస్ట్ సెటిల్మెంట్లు(స్త్రీలకు ఫ్రీ రిజిస్ట్రేషన్) ఫోన్: 9100669324
- జానీ మ్యారేజ్ లింక్స్, విజయవాడ 985394613
- Post your Alliances ad on Rajadhani Vartalu NewsPaper
- Post your Alliances ad on rajadhanivartalu.com

## REAL ESTATE

- New Sneha Builders & Developers, Kurnool, AP 9440662699
- గాలిసా రియల్ ఎస్టేట్, అమరావతి 9440662699
- Apartments for Sale, Attractive Price,Crystal Constructions, Gated Community, NRI Hospital Road, Srinivasam Apartments, Mangalagiri, 9440662699
- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల పరస్పర సహాయ సహకార గృహనిర్మాణ సంఘం, 0866-2452129
- ప్రైమ్ లివింగ్ రియల్ ఎస్టేట్ మంగళగిరి, 994860855

## NGO's

- శ్రీ శారదా పీఠం, విశాఖపట్నం 0891-2763332
- జ్ఞానానందం, ఐనవోలు చర్చ్ 8790878542
- ఇమ్మానుయేల్ చర్చ్, ఐనవోలు 9866777439
- Christian Rights Protection Service of India, Vijayawada 79897 88645
- రామయ్య చారిటబుల్ ట్రస్ట్ ప్రెసిడెంట్ బి.రమేష్, మంగళగిరి 0863-999999

## RESTAURENTS

- New Continental Park Hotel Vijayawada, 0866-6679999
- అయ్యూబ్ బిర్యానీ హౌస్, ఇబ్రహీంపట్నం 9502727306
- Hotel Ilapuram, Vijayawada 0866-2575251
- Lemontree Premier, Vijayawada, 0866-6919999
- Bismilla Biryani Point Tadepalli, 6300096288
- Khaleel Bhai Family, Restaurent, Guntur 855087555
- Novotel,Vijayawada 0866-6688999
- నాని స్వీట్స్, మంగళగిరి 8374220220, 9989229799
- Lakshmi Mourya Malkapuram, 9052631122
- Seweet Magic, Mangalagiri 9059323334
- Hello Idly, Mangalagiri 95424 93333
- Chill Out Restaurent Undavalli, 8179549922
- Hotel Park Residency Vijayawada-81216 69996

## COMPANIES

- ఈ-కామర్స్ కన్సల్టింగ్ నవీన్, 9008640610
- Insurence needs for NRI's Call 6305479394
- Hareesh Video Shooting 9666643567
- S RICE Traders Vijayawada 9849741984
- రవికాంత్, ఐటీ కన్సల్టింగ్ 9908188454
- ఎప్స్టానిక్స్ స్మార్ట్ సొల్యూషన్స్, మంగళగిరి 0866-2466675
- ఐవిస్ ఇ-సర్వీలియన్స్ కంపెనీ మంగళగిరి, 040-40038590
- నవీన్ ఈకామర్స్ కన్సల్టింగ్ 9008640610
- యూ యస్ ఎ స్మార్ట్ డీల్స్ గ్లోవ్స్ మాస్క్స్ 001-2489965595
- సిహెచ్.చంద్రశేఖర రెడ్డి, ది నూతక్కి ప్రాథమికవ్యవసాయ సహకార పరపతి సంఘం లిమిటెడ్, 08645-275239
- ఇన్కమ్ టాక్స్ ప్రాక్టీషనర్లు మంగళగిరి, 789998999
- Visakha Healthcare 92466 46561
- Vivanta, Vijayawada 0866 664 4444
- Minerva Grand 0866 667 8888
- Rain Tree Park, Nambur, ijmprop.com
- Echo Friendly Bags, Hyderabad-92461 69069
- ఏపీ యస్ యస్ డి సి హెల్ప్ లైన్ తాడేపల్లి, 8004252422
- Sri Venkateswara panbrokers, Guntur 0863-2228628
- మధు గ్రాఫిక్స్ డిజైనర్, హైదరాబాద్ 6303728907
- AICA Events, 9133133688
- శ్రీ దుర్గా డిజైనర్స్ లేడీస్ టైలర్స్ మంగళగిరి, 9959308664
- Madeena Trading Company Vijayawada, 9000628426
- పొట్లాబత్తుని శ్రీకాంత్ లక్ష్మీ సారీస్, మంగళగిరి 08645-234002
- డిజిటల్ ఎక్సపోనెంట్స్, కిషోర్ digitalexponents.in 7793903754
- చైతన్య జి.జి బ్యాంక్, రాయపూడి గుంటూరు జిల్లా, 08645-244266
- ఏపీ యస్ ఆర్ టి హెల్ప్ లైన్ తాడేపల్లి, 0863-2340678
- జవహర్ ఆటోనగర్ ఆటోమొబైల్ టెక్నికల్ అసోసియేషన్ 9394139239, 8143444459
- Capital Way Residency, Tadepalli, 9493523232
- Lemon Tree Hotel, Vijayawada, 866 691 9999
- For Classifieds ad, Call 9440662699
- Rajadhani Real Estate Plots,Amaravati, AP Buy / Sell 9440662699

RAJADHANIVARTALU.COM
9440662699


# ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్ 2026 సమావేశంలో పాల్గొన్న లో 20కి పైగా దేశాధినేతలు

ముఖ్యాంశాలు:

**న్యూఢిల్లీ:** న్యూదిల్లీలో జరుగుతున్న ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్ 2026 లో 20 పైగా దేశాధినేతలు, ఇతర దేశాల 60 మందికి పైగా మంత్రులు, 500 మందికి పైగా గ్లోబల్ ఏఐ నాయకులు సమావేశమయ్యారు.

ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్ అనేది 'ప్రజలు, గ్రహం, పురోగతి' అనే మూడు సూత్రాలపై నిర్వహిస్తున్నారు. ఇండియా ఏఐ ఇంపాక్ట్ ఎక్స్‌పోలో 30 దేశాల నుంచి 300 కు పైగా ప్రదర్శనకారులు, 10 కన్నా ఎక్కువ నేపథ్య ఆధారిత పెవిలియన్లలో పాల్గొంటారని భావిస్తున్నారు. (ఈ సంఖ్యలు తాత్కాలికమైనవి, సవరణలకు లోబడి ఉంటాయి)

పరిచయం:

కృత్రిమ మేధస్సు (ఏఐ) అనేది భారతదేశ అభివృద్ధి ప్రయాణంలో ఒక కీలకమైన సాధనం. ఇది పాలనను బలోపేతం చేయడమే కాకుండా, 'వికసిత్ భారత్ @ 2047' విజన్‌కు అనుగుణంగా ప్రభుత్వ సేవలను అందించే విధానాన్ని మారుస్తోంది. బాధ్యతాయుతమైన, సమగ్రమైన ఏఐ పట్ల భారతదేశ నిబద్ధతను చాటి చెబుతూ, గౌరవ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 16 ఫిబ్రవరి 2026న న్యూదిల్లీలోని భారత్ మండపంలో 'ఇండియా ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్ 2026'ను ప్రారంభించారు. గ్లోబల్ సౌత్‌లో నిర్వహిస్తున్న మొదటి అంతర్జాతీయ ఏఐ సమావేశం ఇది. ఇందులో 20 కు పైగా దేశాధినేతలు, 60 మంది మంత్రులు, 500 మంది ప్రపంచ స్థాయి ఏఐ నాయకులు పాల్గొనడంతో అత్యంత ఆదరణ లభించింది. విధానకర్తలు, సాంకేతిక సంస్థలు, ఆవిష్కర్తలు, విద్యావేత్తలు, పరిశ్రమల నాయకులను ఒకచోటకు చేర్చడం ద్వారా ఈ సదస్సు ప్రపంచ ఏఐ చర్చలను 'ఇండియా ఏఐ మిషన్', 'డిజిటల్ ఇండియా' చొరవ కింద ఆచరణాత్మక అభివృద్ధి ఫలితాలుగా మార్చేందుకు దోహదపడుతుంది. ఫిబ్రవరి 19న గౌరవ ప్రధాన మంత్రి ప్రారంభోపన్యాసం చేయనున్నారు. ఇది ప్రపంచ సహకారాన్ని పెంచేందుకు, సమగ్రమైన, విశ్వసనీయమైన, అభివృద్ధి ఆధారిత కృత్రిమ మేధస్సు కోసం భారతదేశ దార్శనికతను ముందుకు తీసుకెళ్లడానికి దిశానిర్దేశం చేస్తుంది.

# రెడ్డీస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం




**శ్రీకాళహస్తి, (రాజధాని వార్తలు):** మహాశివరాత్రి సందర్భంగా జ్ఞాన ప్రసూనాంబికా దేవి సమేత శ్రీకాళహస్తీశ్వరుని వార్షిక బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం జ్ఞాన ప్రసూనాంబికా దేవి సమేత శ్రీకాళహస్తీశ్వరుని రథోత్సవ కార్యక్రమం జరిగింది. స్వామి అమ్మవార్ల రథోత్సవ కార్యక్రమానికి స్వామి అమ్మవారి భక్తులు వేల సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రథోత్సవంలో పాల్గొన్న భక్తులకు శ్రీకాళహస్తి రెడ్డీస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వేలాది మంది భక్తులకు అన్నదానం చేశారు. అంతేకాకుండా భక్తులకు దాహార్తి తీర్చడానికి వాటర్ బాటిళ్లను అందించారు. తమ అసోసియేషన్ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహ ణకు శ్రీకారం చుడుతున్నట్లు అసోసియేషన్ అధ్యక్షులు చెంచు రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాండవ్యపురం రఘురామిరెడ్డి, కందాటి ఈశ్వర్ రెడ్డి, మల్లెమాల ఎమ్మెస్ రెడ్డి, కడప రాజారెడ్డి, వయ్యాల సుందరరామిరెడ్డి, ఎండి బత్తిరెడ్డి, బియ్యపు గోవిందరెడ్డి, వయ్యాల చంద్రశేఖర్ రెడ్డి, బర్రి అమర్ నాథ్ రెడ్డి, పుల్లూరు గురు నాథం రెడ్డి, జింగిల పాలెం భాస్కర్ రెడ్డి, నాగోలు కిరణ్ రెడ్డి, నిడిగింటి కృష్ణగిరి రెడ్డి, నెల్లూరు పెద్దారెడ్డి, దూడల సుబ్బరామిరెడ్డి, పాగాలి దశరథరామి రెడ్డి, వేనాటి సుధాకర్ రెడ్డి, చంద్రారెడ్డి, ముని రెడ్డి, మహేందర్‌నాథ్ రెడ్డి, రఘునాథరెడ్డి, రాజారెడ్డి, చంద్రారెడ్డి, ప్రసాద్ రెడ్డి, గోపాల్ రెడ్డి, రవికుమార్ రెడ్డి పాల్గొన్నారు.

# ఘనంగా జరుపుకుంటున్న ఆంధ్రప్రదేశ్ పర్యాటక అభివృద్ధి సంస్థ స్వర్ణోత్సవాలు



**అమరావతి, (రాజధాని వార్తలు):** ఆంధ్రప్రదేశ్ పర్యాటక అభివృద్ధి సంస్థ (ఏపిటిడిసి) తన స్థాపనకు 50 సంవత్సరాలు పూర్తి చేసుకుని స్వర్ణోత్సవాలను (1976–2026) ఘనంగా జరుపుకుంటోంది. 1976 ఫిబ్రవరి 18న స్థాపించబడిన ఏపిటిడిసి ప్రారంభ దశలో పరిమిత సేవలతో ప్రారంభమై, ప్రస్తుతం రాష్ట్రంలో పర్యాటకరంగ అభివృద్ధికి కీలక భూమిక వహిస్తున్న ప్రముఖ సంస్థగా ఎదిగింది. హరిద హోటల్స్ & రిసార్ట్స్ నెట్వర్క్ విస్తరణ, పర్యాటక సరళీకృత అభివృద్ధి, పాపికొండల క్రూయిజ్‌లు మరియు హౌస్బోట్ సేవలు, చారిత్రిక ప్రదేశాల్లో సౌండ్ & లైట్ షోలు వంటి అనేక వినూత్న కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేసింది. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం సంవత్సరానికి సుమారు 278 మిలియన్ దేశీయ పర్యాటకులను (దేశంలో 3వ స్థానం) మరియు సుమారు 1.8 లక్షల విదేశీ పర్యాటకులను ఆహ్వానిస్తోంది. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థలో పర్యాటక రంగం వాటా ప్రస్తుతం 4.6% జివిఏ, దీన్ని 2029 నాటికి 8%కు పెంచడం లక్ష్యంగా పెట్టుకుంది. ఏపిటిడిసి ప్రస్తుతం ఆధ్యాత్మిక పర్యాటకానికి ప్రాధాన్యం ఇస్తూ 6 వీల్స్ కోచులు, 63 హైటెక్ బస్సులు మరియు ఇవి బస్సులతో ఆధునిక సేవలను అందిస్తోంది. పబ్లిక్ – ప్రైవేట్ భాగస్వామ్య (పిపిపి) విధానంలో రూ. 17,973 కోట్ల పెట్టుబడులకు 103 ఒప్పందాలు కుదుర్చుకొని, సుమారు 97,876 ఉపాధి అవకాశాలు సృష్టించనుంది. 2025 సంవత్సరంలో ఏపిటిడిసికు గ్లోబల్ టూరిజం అవార్డు లభించగా, కారవాన్ ప్యాకేజీలు, ఫ్లోటింగ్ రెస్టారెంట్లు, లగ్జరీ హౌస్బోట్లు, అడ్వెంచర్ టూరిజం కార్యక్రమాలు ప్రారంభించబడ్డాయి. స్వర్ణోత్సవ సంవత్సరం సందర్భంగా హరిద హోటల్స్‌ను "హరిద పున్నమి"గా పునర్నిర్మాణం చేయబడింది. గౌరవ ముఖ్యమంత్రి ఎన్.చంద్రబాబు నాయుడు నాయకత్వంలో, పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ ఆధ్వర్యంలో మరియు చైర్మన్ నుకేసని బాలాజీ మార్గదర్శకత్వంలో, ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్ జైన్, ఏపీటీడీసీ ఎండీ అమృతపాలి దిశానిర్దేశకత్వంలో రాష్ట్రాన్ని ఆధ్యాత్మిక, పర్యావరణ, వారసత్వ మరియు అనుభవాత్మక పర్యాటక రంగాలలో దేశంలో అగ్రగామిగా నిలబెట్టి దిశగా కృషి కొనసాగిస్తోంది. ఏపీటీడీసీ భవిష్యత్తులో కూడా స్థిరమైన అభివృద్ధి, నాణ్యమైన సేవలు మరియు సమగ్ర పర్యాటక వికాసానికి కట్టుబడి ఉంది.

# ఉప రాష్ట్రపతి రాధాకృష్ణన్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ



**న్యూఢిల్లీ:** భారత ఉప రాష్ట్రపతి సి.పి.రాధాకృష్ణన్‌ని, మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ మంగళవారం న్యూఢిల్లీలోని ఉప రాష్ట్రపతి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ భేటీలో భాగంగా ఇరువురు నేతలు దేశంలోని ప్రస్తుత పరిస్థితులు, వివిధ ప్రజా సమస్యలు మరియు అభివృద్ధి అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా బండారు దత్తాత్రేయ ఉప రాష్ట్రపతికికి శుభాకాంక్షలు తెలియజేశారు.

Printed & Published by Pattan Hussain Khan, on behalf of M/S Vastitude Media Pvt.Ltd; Printed at Jagathi Publications Ltd., Sakshi Press, Survey No. 766/2 Ankireddy Palem Village, Guntur Rural, Dist. Guntur-522005, AP; Published at 6-45/1, Thullur Mandal, Guntur Dt,AP-522237; RNI NO: APTEL/2019/77985, Whatsapp: 9440662699,Email: rajadhanivartalu@gmail.com | Web: rajadhanivartalu.com | Founding Editor: Pattan Hussain Khan